విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

A.P VISION TV
టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | మంగళవారం 29-04-2025 | సంపుటి : 11 | సంచిక : 98 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# భారత్ జోలికి ఎవరైనా వస్తే మటాష్ అయిపోతారు..



అమరావతి: హైదరాబాద్ లో 14 నెలల్లో హైటెక్ సిటీ పూర్తి చేశామని, భవిష్యత్ అంతా ఐటీ దేనని అపట్లో పిలుపు ఇచ్చానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం విట్ కాలేజ్ లో వి.లాంచ్ ప్యాడ్లో-2025 స్టార్ట్ అప్ ఎక్స్ పో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశముఖ్ బ్లాక్ నూతన భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులుంటారని, అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారని అన్నారు. తెలుగువాళ్ల జనాభా 5 శాతమే.. ఐఐటీల్లో సీట్లు మాత్రం 20 శాతం మనోళ్లవే అని వ్యాఖ్యానించారు.మే 2న ప్రధాని మోదీ అమరావతికి వస్తున్నారని, ప్రధాని చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభం కాబోతోందని సీఎం చంద్రబాబు అన్నారు. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశానని, ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నానని అన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ అటెండర్ ఉద్యోగానికి కూడా డిమాండ్ ఉండేదని, ఇప్పుడు ఐటీ ఉద్యోగానికే డిమాండ్ ఎక్కువగా ఉందని అన్నారు. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్మెంట్లు వస్తున్నాయని చంద్రబాబు అన్నారు.భారత్ జోలికి వస్తే మటాష్భారత్ జోలికి ఎవరైనా వస్తే మటాష్ అయిపోతారని, భారత్‌ను ఉగ్రవాదం ఏం చేయలేదని సీఎం అన్నారు. రాబోయే రోజుల్లో భవిష్యత్ అంతా ఎఐదేనని, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పారదర్శకత తీసుకొచ్చామన్నారు. స్వర్ణాంధ్ర-2047కు రోడ్ మ్యాప్ సిద్ధం చేశామని చెప్పారు. పహల్గామ్‌లో ఉగ్రదాడి ఘటన దారుణమైందని, భారత్ జోలికి వస్తే మటాష్ అయిపోవాల్సిందేనని ఆయన మరోసారి స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ప్రజలు సంఘటితంగా ఉండాలని, తీవ్రవాదం సమస్యలు భారత్‌ను ఏం చేయలేవని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 10 జిల్లాలకు సంబంధించి నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసిన ప్రభుత్వం


ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం 10 జిల్లాలకు సంబంధించిన పలు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసింది. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 10 జిల్లాలకు సహకార బ్యాంకు, జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల ఛైర్మన్లను నియమిస్తూ ఆ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

జిల్లా సహకార బ్యాంకు ఛైర్మన్లు వీరే..

శ్రీకాకుళం డీసీసీబీ చైర్మన్‌గా శివ్వల సూర్యనారాయణ టిడిపి

విశాఖ డీసీసీబీ చైర్మన్‌గా కోన తాతారావు( జనసేన)

విజయనగరం డీసీసీబీ చైర్మన్‌గా కిమిడి నాగార్జున(టిడిపి)




గుంటూరు డీసీసీబీ చైర్మన్‌గా మాకినేని మల్లికార్జునరావు(టిడిపి)
కృష్ణా డీసీసీబీ చైర్మన్‌గా నెట్టెం రఘురామ్(టిడిపి)
నెల్లూరు డీసీసీబీ చైర్మన్‌గా ధనుంజయరెడ్డి(ఆఖ)
చిత్తూరు డీసీసీబీ చైర్మన్‌గా అమాస రాజశేఖర్‌రెడ్డి(టిడిపి)
అనంతపురం డీసీసీబీ చైర్మన్‌గా కేశవరెడ్డి(టిడిపి)
కర్నూలు డీసీసీబీ చైర్మన్‌గా విష్ణువర్ధన్‌రెడ్డి(ంటిడిపి)
కడప డీసీసీబీ చైర్మన్‌గా బి. సూర్యనారాయణరెడ్డి(టిడిపి)

జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల ఛైర్మన్లు వీరే..

శ్రీకాకుళం డీసీఎంసీ చైర్మన్‌గా అవినాష్ చౌదరి(టిడిపి)
విశాఖ డీసీఎంసీచైర్మన్‌గా కొట్ని బాలాజీ(టిడిపి)
విజయనగరం డీసీఎంసీ చైర్మన్‌గా గొంప కృష్ణ(టిడిపి)
గుంటూరు డీసీఎంసీ చైర్మన్‌గా వడ్రాణం హరిబాబు(ంటిడిపి)
కృష్ణా డీసీఎంసీ చైర్మన్‌గా బండి రామకృష్ణ(జనసేన)
నెల్లూరు డీసీఎంసీ చైర్మన్‌గా గొనుగోడు నాగేశ్వరరావు(ంటిడిపి)
చిత్తూరు డీసీఎంసీ చైర్మన్‌గా సుబ్రమణ్యం నాయుడు(ంటిడిపి)
అనంతపురం డీసీఎంసీచైర్మన్‌గా నెట్టెం వెంకటేశ్వర్లు(టిడిపి)
కర్నూలు డీసీఎంసీ చైర్మన్‌గా నాగేశ్వరయాదవ్(టిడిపి)
కడప డీసీఎంసీచైర్మన్‌గా యర్రగుండ్ల జయప్రకాశ్(టిడిపి)

# ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేశారు.. మంత్రి నిమ్మల విసుర్లు

పశ్చిమగోదావరి: ఏపీలో ఐదేళ్లపాటు వ్యవసాయ రంగాన్ని మూతవేసిన వైసీపీ వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ఇవాళ(సోమవారం) పాలకొల్లు మండలం లంకలకోడేరు, వెంకటాపురం గ్రామాల్లో కాలవగట్లను రహదారులుగా మార్చే పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో రైతులను పూర్తిగా విస్మరించిన జగన్‌కు, ఆ పార్టీకి రాజకీయాల్లో ఉండే అర్హత లేదని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రైతుల రహదారుల కోసం ఒక్క తట్ట కంకర వేయలేదని మండిపడ్డారు. కాల్వల్లో ఒక తట్ట పూడిక మట్టి తీసింది లేదని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్రానికి వైసీపీ అవసరం లేదని.. ఆ పార్టీకి ఓట్లు అడిగే అర్హత లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు చేశారు.



# అసెంబ్లీ ప్రత్యేక సమావేశం..

## ఉగ్ర దాడిపై స్పందించిన సీఎం



శ్రీనగర్, ఏప్రిల్ 28: పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా జరిగిన దాడికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయని జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తెలిపారు. కత్వా నుంచి కుప్వారా వరకు జరిగిన ఈ ఆందోళనల్లో ప్రతి ఒక్కరు పాల్గొన్నారన్నారు. వీరంతా స్వచ్ఛందంగా ఈ ఆందోళనల్లో పాల్గొన్నారని ఆయన చెప్పారు. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ సోమవారం ప్రత్యేకంగా సమావేశమైంది. ఈ సందర్భంగా అసెంబ్లీలో సీఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. ఈ దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ ఉగ్ర దాడి ఘటన దేశంపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. గతంలో సైతం ఈ తరహా ఘటనలు చోటు చేసుకున్నాయని ఈ సందర్భంగా ఆయన సభలో గుర్తు చేశారు. 21 ఏళ్ల తర్వాత బైసరన్‌లో ఈ దాడి జరిగిందన్నారు. జమ్మూ కశ్మీర్ వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపడం తన బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కానీ తాను ఆ పని చేయ లేకపోయానని సీఎం ఒమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాలకు క్షమాపణలు అడగడానికి తనకు మాటలు రావడం లేదన్నారు. ఈ దాడిలో పాల్గొన్న ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ దాడి కారణంగా భారత్, పాక్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయని పేర్కొన్నారు.ఇక ఈ ఉగ్రదాడిలో పర్యాటకులను రక్షించే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన స్థానికుడు సయ్యద్ అదిల్ హుస్సేన్ షా అంశాన్ని ఈ సందర్భంగా సీఎం ఒమర్ అబ్దుల్లా అసెంబ్లీలో ప్రస్తావించారు. పహల్గాంలో ఉగ్రవాదులు.. ఈ దాడి జరిపే సమయంలో మతాన్ని అడిగి వారిపై కాల్పులు జరిపారన్నారు. అయితే ఈ దాడిలో మరణించిన స్థానికుడు, ముస్లిం ఇతను ఒక్కడేనని సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు.

# దిద్దుబాటు చర్యలకు దిగిన కాంగ్రెస్ అధిష్టానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో విపక్ష కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమవుతోన్నాయి. ఆ నాయకుల వ్యాఖ్యల కారణంగా.. ఆ పార్టీ తీవ్ర విమర్శల ఎదుర్కోవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పందించింది. పార్టీ మార్గదర్శకాలను కట్టుబడి ఉండాలని నేతలకు స్పష్టం చేసింది. అందుకు భిన్నంగా వ్యాఖ్యలు చేయవద్దంటూ పార్టీ నేతలకు అధిష్టానం క్లియర్ కట్‌గా సూచించింది. ఈ మేరకు పార్టీ అధిష్టానం సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది.పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్దరామయ్యతోపాటు ఆయన కేబినెట్‌లోని మరో మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. వీరిద్దరి వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. ఆ క్రమంలో ఈ దాడులపై పార్టీ వైఖరిపై సర్వత్ర గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని నేతలకు స్పష్టం చేసింది. అంతేకానీ.. ఎవరి నిర్ణయాలు వారు బాహటంగా చెప్పకూడదని సూచించింది.

# పద్మ భూషణ్ అవార్డు అందుకున్న బాలయ్య



రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా సాగింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో పద్మ అవార్డు విజేతలంతా కుటుంబసమేతంగా వచ్చి అత్యున్నత పురస్కారాలు అందుకున్నారు.తెలుగు రాష్ట్రాల్లో ఏడుగురికి ఈ ఏడాది 'పద్మ' అవార్డులు దక్కాయి. వైద్య విభాగంలో దువ్వూరి నాగేశ్వర్‌రెడ్డికి పద్మ విభూషణ్, సినీ రంగం నుంచి నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్, ప్రజా వ్యవహారాల విభాగంలో మందకృష్ణకు పద్మశ్రీ, విద్య, సాహిత్యం విభాగంలో కేఎల్ కృష్ణకు పద్మశ్రీ, కళారంగంలో మాడుగుల నాగఫణి శర్మకు పద్మశ్రీ, కళారంగంలో మిరియాల అప్పారావుకు పద్మశ్రీ, విద్య, సాహిత్యం విభాగంలో రాఘవేంద్రాచార్యకు పద్మశ్రీ పుర్కస్కారాలు అందుకున్నారు.పద్మ అవార్డులు దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటి. పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అనే మూడు విభాగాలలో వీటిని ప్రదానం చేస్తారు. కళలు, సామాజిక సేవ, ప్రజా వ్యవహారాలు, సైన్స్ అండ్ ఇంజనీరింగ్, వాణిజ్యం, పరిశ్రమలు, వైద్యం, సాహిత్యం, విద్య, క్రీడలు, ప్రజా సేవ మొదలైన వివిధ విభాగాలు.. కార్యకలాపాల రంగాలలో ప్రతిభ కనబరచినవారికి ఈ అవార్డులు ఇస్తారు. అసాధారణమైన, విశిష్ట సేవలకు 'పద్మ విభూషణ్'ను ప్రదానం చేస్తారు. ఉన్నత స్థాయి విశిష్ట సేవలకు 'పద్మభూషణ్', ఏ రంగంలోనైనా విశిష్ట సేవలందించిన వారికి 'పద్మశ్రీ' అవార్డులు ప్రదానం. ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ అవార్డుల విజేతల్ని ప్రకటిస్తారు. 2025 సంవత్సరానికిగాను రాష్ట్రపతి 139 మంది ప్రముఖులకు పద్మ పురస్కారాలను ఇవాళ ప్రదానం చేశారు. మొత్తంగా 7 పద్మ విభూషణ్, 19 పద్మ భూషణ్, 113 పద్మ శ్రీ పురస్కారాలు ఉన్నాయి. ఈ పురస్కార గ్రహీతలలో 23 మంది మహిళలు ఉండగా, 10 మంది విదేశీయులు/ఎన్ఆర్ఐ/పీఐఓ/ఓసీఐ వర్గానికి చెందినవారు. 13 మంది మరణాంతర పురస్కార గ్రహీతలు కూడా ఉన్నారు.

# చెత్త సేకరణకు ప్రాధాన్యం: మంత్రి నారాయణ

విజయవాడ: చెత్త సేకరణకు మున్సిపల్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. ఇవాళ(సోమవారం) స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో కెపాసిటీ బిల్డింగ్, బిహేవియరల్ చేంజ్‌పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్ షాప్‌నకు మంత్రి నారాయణ, కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపాలిటీల్లో సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ తొలగించడం ఎంతో సవాల్‌తో కూడినదని అన్నారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో 6500 టన్నుల సాలిడ్ వేస్ట్ ప్రతి రోజూ వస్తుందని చెప్పారు. ఏరోజు కారోజు ఈ చెత్తనంతా తొలగించాలని అన్నారు. గత జగన్ ప్రభుత్వం 80 లక్షల టన్నుల చెత్తను వదిలి వెళ్లిందని మంత్రి నారాయణ అన్నారు.ఈ చెత్తనంతా వచ్చే అక్టోబర్ 2వ తేదీ నాటికి తొలగించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి నారాయణ తెలిపారు. ప్రతి మూడో శనివారం స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తూ స్వయంగా సీఎం చంద్రబాబు పాల్గొంటున్నారని గుర్తుచేశారు. స్వచ్ఛత ప్రాధాన్యం తెలిసేలా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ప్రజలకు అవగాహన ఎలా కల్పించాలి.. ఎలాంటి ప్రచారం నిర్వహించాలనే దానిపై అధికారులు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని ఆదేశించారు. దేశంలో ఎక్కడికి వెళ్తున్నా అక్కడ వ్యర్థాల విషయంలో ఆయా ప్రభుత్వాలు తీసుకున్న ఉత్తమ విధానాలను ఏపీలో అమలు చేసేలా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నాలుగు థీమ్‌లుగా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. చెత్తపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించడం, రీసైక్లింగ్‌పై చైతన్యం కలిగించాలని అన్నారు. రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త పడవేసే అలవాట్లు మార్పు చేయడం లాంటివి చేపట్టాలని మంత్రి నారాయణ సూచించారు.



# సంపాదకీయం

మంగళవారం 29-04-2025

## కాళ్ల బేరానికి పాకిస్తాన్

భారత్ వైఖరితో తర్జనభర్జన అవుతున్న పాకిస్తాన్.. ఉగ్రదాడిని కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తూ సంచలన కామెంట్స్ చేస్తోంది. తమ పాత్రేమీ లేదంటూ ఒకరోజు.. యుద్ధానికి సిద్ధమంటూ మరోసారి వ్యాఖ్యలు చేస్తూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. ముఖ్యంగా.. పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. తాజాగా.. పహల్గామ్ ఉగ్రదాడి వ్యవహారంలో రష్యా, చైనా జోక్యం చేసుకోవాలని కోరారు. భారత్ అబద్ధం చెబుతోందా?.. తాము వాస్తవాలు మాట్లాడుతున్నామా?.. అనే అంశాలను వెలికితీసేందుకు దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయొచ్చని ఖవాజా ఆసిఫ్ విజ్ఞప్తి చేయడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్– పాకిస్థాన్ సంయమనం పాటించాలని.. ఉద్రిక్తతలను తగ్గించేందుకు చైనా కృషి చేస్తుందని వెల్లడించింది. అదేసమయంలో.. ఉగ్రవాదంపై పోరాటం అన్ని దేశాల ఉమ్మడి బాధ్యత అని స్పష్టం చేసింది. ఇప్పటికే.. పహల్గామ్ ఉగ్రదాడిని అమానవీయ చర్యగాపేర్కొంది డ్రాగన్.పహల్గాం ఉగ్రదాడి భారత్?పాకిస్థాన్ సంబంధాలలో మరో చీలికను సృష్టించింది. ఈ దాడి వెనుక పాకిస్థాన్ మద్దతున్న ఉగ్రవాద సంస్థలు ఉన్నాయనే ఆరోపణలు భారత్‌లో ఆగ్రహాన్ని రేకెత్తించాయిపహల్గాం ఉగ్రదాడి భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేసింది. దీని పర్యవసానంగా అటారీ?వాఘా సరిహద్దు మూసివేతతో సామాన్యుల జీవితాలు అస్తవ్యస్తమయ్యాయి. మూడు రోజుల్లో 450 మందికి పైగా భారతీయులు పాకిస్థాన్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చారు, అలాగే 200 మంది పాకిస్థానీయులు భారత్ నుంచి తమ దేశానికి చేరుకున్నారు. ఈ ఉద్రిక్తతలు వివాహాలు, కుటుంబ సంబంధాలు, మరియు సాంస్కృతిక బంధాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.పహల్గాం ఉగ్రదాడి భారత్?పాకిస్థాన్ సంబంధాలలో మరో చీలికను సృష్టించింది. ఈ దాడి వెనుక పాకిస్థాన్ మద్దతున్న ఉగ్రవాద సంస్థలు ఉన్నాయనే ఆరోపణలు భారత్‌లో ఆగ్రహాన్ని రేకెత్తించాయి. ఫలితంగా, రెండు దేశాల మధ్య దౌత్య చర్చలు స్తంభించాయి, మరియు అటారీ?వాఘా సరిహద్దు మూసివేయబడింది, ఇది రెండు దేశాల పౌరుల ప్రయాణాలను తీవ్రంగా ప్రభావితం చేసింది.ఉద్రిక్తతల నేపథ్యంలో, మూడు రోజుల్లో 450 మందికి పైగా భారతీయులు వాఘా సరిహద్దు ద్వారా పాకిస్థాన్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చారు. వీరిలో గురువారం 100 మంది, శుక్రవారం 300 మంది, శనివారం పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) 2025 ప్రసార బృందంలోని 23 మంది భారతీయులు ఉన్నారు. అదే విధంగా, 200 మంది పాకిస్థానీయులు భారత్ నుంచి తమ దేశానికి చేరుకున్నారు. అయితే, దీర్ఘకాలిక వీసాలు, ఓవర్సీస్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా కార్డులు, లేదా 'రిటర్న్ టు ఇండియా' స్టాంపులు కలిగిన వారిని సరిహద్దు దాటనివ్వకుండా అధికారులు నిరాకరించారు.సరిహద్దు మూసివేత భారత సంతతి కలిగిన విదేశీ పౌరులను కూడా ప్రభావితం చేసింది. పాకిస్థాన్‌లోని నాన్కానా సాహిబ్‌లో నివసిస్తున్న ఒక కెనడియన్ సిక్కు కుటుంబం వాఘా సరిహద్దు ద్వారా భారత్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నించగా, భారత ఇమ్మిగ్రేషన్, భద్రతా అధికారులు అడ్డుకున్నారు. వారిని దుబాయ్ ద్వారా విమాన మార్గంలో ప్రయాణించమని సూచించారు. ఈ ఆంక్షలు సిక్కు యాత్రికులు, కుటుంబ సందర్శనల కోసం పాకిస్థాన్‌కు వెళ్లే వారిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.సరిహద్దు మూసివేత భారత్?పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాహ సంబంధాలను దెబ్బతీసింది. రాజస్థాన్‌లోని బర్మేర్‌కు చెందిన షైతాన్ సింగ్ మరియు పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌కు చెందిన కేసర్ కన్వర్ మధ్య నాలుగేళ్ల క్రితం నిశ్చయమైన వివాహం, వీసా సమస్యల కారణంగా ఇప్పటివరకు జరగలేదు. ఫిబ్రవరి 28, 2025న వీసాలు మంజూరై, ఏప్రిల్ 30న సింధ్‌లోని అమర్‌కట్‌లో వివాహం జరగాల్సి ఉండగా, సరిహద్దు మూసివేతతో ఈ వేడుక రద్దయింది. షైతాన్ సింగ్ కుటుంబం అటారీ?వాఘా సరిహద్దుకు చేరుకున్నప్పటికీ, ఆర్మీ అధికారులు వారిని అనుమతించలేదు, దీనితో కుటుంబం తీవ్ర నిరాశకు గురైంది.భారత్?పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో నివసించే సోఢా రాజ్పుత్ సమాజం దశాబ్దాలుగా రెండు దేశాల మధ్య వివాహ సంబంధాలను కొనసాగిస్తోంది. ఈ సంబంధాలు సామాజిక మరియు సాంస్కృతిక సమైక్యతకు చిహ్నంగా నిలుస్తాయి. అయితే, పహల్గాం ఉగ్రదాడి మరియు దాని ఫలితంగా సరిహద్దు మూసివేత ఈ బంధాలను దెబ్బతీశాయి. షైతాన్ సింగ్ కుటుంబం వంటి అనేక కుటుంబాలు తమ బంధుత్వాలను కొనసాగించలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నా యి. సరిహద్దు మూసివేత షైతాన్ సింగ్ కుటుంబాన్ని నిరాశపరిచినప్పటికీ, వారి వీసాల గడువు మే 12, 2025 వరకు ఉండటం ఒక చిన్న ఆశాకిరణాన్ని అందిస్తోంది. ఈ తేదీలోపు సరిహద్దులు తిరిగి తెరుచుకుంటే, వివాహ వేడుక జరిగే అవకాశం ఉంది. అయితే, ఈ ఆశ రెండు దేశాల మధ్య రాజకీయ ఒడిదొడుకులపై ఆధారపడి ఉంది.సరిహద్దు మూసివేత, కఠినమైన ఇమ్మిగ్రేషన్ ఆంక్షలు సామాన్య పౌరులకు, కుటుంబాలకు గణనీయమైన ఇబ్బందులను కలిగిస్తున్నాయి. వీసా గడువులు, ఓసీఐ కార్డులు, సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సామాజిక సమైక్యతను కాపాడటానికి రెండు దేశాలు దౌత్య చర్చలను పునరుద్ధరించాలి.

# భద్రాద్రిలో యథేచ్ఛగా ఆక్రమణలు

ఖమ్మం, ఏప్రిల్ 28, ఇప్పటి వరకు పట్టణాలకు, సమీప మండలాలకు పరిమితమైన భూకబ్జాలు తాజాగా ఏజెన్సీ గ్రామాలకు పాకింది. పాత తేదీలతో నకిలీ నాన్ జుడిషియల్ స్టాం ప్స్, ఫోర్జరీ సంతకాలు చేసి మరణించిన వారి పేరుతో ఉన్న భూములను కొనుగోలు చేసినట్లు భూ భకాసురులు భూకబ్జాలకు తెర లేపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం గంగారం రెవెన్యూ గ్రామ పరిధిలో దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములపై కొందరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలుస్తోంది.పాల్వంచకు చెంది న కేటీపీఎస్ డి ఈ స్థాయి అధికారితో పాటు స్థానికులు ఇద్దరు ఈ కబ్జాకు శ్రీకారం చుట్టారని ఆరోపణలు వెలబడుతున్నాయి. దీంతో బాధితులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే సంపత్ నగర్ కు చెందిన ఓ వృ ద్ధుడి భూమిపై కబ్జాదారులు కన్నేసి గంగా రం రెవెన్యూ పరిధిలోని సంపత్ నగర్ గ్రామం లో ఉన్న భూములను తప్పుడు పత్రాలతో కొనుగోలు చేసినట్లు రికార్డులు సృష్టించారని తెలుస్తోంది. 1970 కంటే ముందు నుంచి ఇక్కడ రైతులు వారి భూ ముల్లో సాగు చేసుకుంటున్నారు.రెవెన్యూ రికార్డులో రైతుల పేరు నమోదయి ఉంది. అట్టి భూ ములపై నకిలీ పత్రాలు సృష్టించి కేటీపీఎస్ లో డి ఈ గా విధులు నిర్వహిస్తు న్న అధికారి భూములను కొనుగోలు చేసినట్టు పాత తేదీల్లో తప్పుడు కాగితాలు సృ ష్టించి, అసలు రైతులను బెదిరిస్తున్నట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. అతనికి ఓ మా జీ రౌడీ షీటర్ , స్థానికులు ఒకరు పూర్తి సహా య సహకారాలు అందిస్తున్నట్లు సమాచా రం.ఏజెన్సీ చట్టాలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వ రికార్డుల్లో ఎలాంటి ఆధారాలు లేకున్నా, మరణించిన గిరిజనుల పేర్ల మీద పాత తేదీల పై నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి స్థానిక రైతులను బెదిరిస్తున్నట్లు సర్వత్రా ఆరోపణలు వెలబడుతున్నాయి. స్థానికంగా ఉండే ఓ రౌడీ షీటర్ ప్రణాళికలు రూపొందించి ఈ తంతు కొనసాగిస్తున్నాడని సమాచారం.చనిపోయిన వారి పేరుతో ఉన్న భూములను కొనుగోలు చేసినట్లు నకిలీ నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్లను, పాత తేదీలతో సృష్టించి కేటీపీఎస్ డి ఈ స్థాయి అధికారి కొనుగోలు చేసినట్లు పత్రాలను త యారుచేసి, అధికారులను పక్కతో పట్టిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే 200 ఎకరాల కు పైగా ఇలాంటి నకిలీ నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపర్లతో కబ్జాకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. గంగారం రెవెన్యూ పరిధిలోని సంపత్ నగర్ గ్రామంలో 50 సంవత్సరాల నుంచి అబ్బినేని సాంబశివరావు అనే వృద్ధ రైతు కు 12.08 ఎకరాల వ్యవసాయ భూమి సా గు చేసుకుంటున్నాడు. 1968 లో కొండపల్లి గోపాల్ రావు అనే వ్యక్తి నుంచి సాంబశివరావు కొనుగోలు చేసినట్లు పహనీలు ఉన్నా యి. అప్పటి నుంచి రెవెన్యూ రికార్డులో సాంబశివరావు పేరు కొనసాగుతోంది.ఆ భూమిపై కబ్జాకోరుల ముఠా కన్ను పడింది. మరణించిన రైతుల నుంచి కేటీపీఎస్ లో డీగా పనిచేస్తున్న అధికారి నకిలీ పత్రాలు సృష్టించి కొనుగోలు చేసినట్లు రికార్డులను తయారు చేశారు. 17 సంవత్సరాల క్రితం ఆ భూమి అమ్మకాలు, కొనుగోలు జరిగినట్లు రికార్డులు తయారు చేశారు. 2008 సంవత్సరములో రెడ్డి రామయ్య నుంచి తాటి లక్ష్మయ్య కొనుగోలు చేసినట్లు ఒక నకిలీ స్టాంప్ పేపర్ పై ఫోర్జరీ సంతకాలు చేసి తప్పుడు పత్రాలు సిద్ధం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుడివాడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో స్టాంప్ పేపర్లను కొనుగోలు చేసినట్లు చూపించారు. అట్టి భూమిని 2017 లో కే టి పి ఎస్ డి ఈ కి అమ్మినట్లు మరొక నకిలీ పత్రాలను సృష్టించారు. రెడ్డి రామయ్య, తాటి లక్ష్మయ్యలు గతంలో ఎప్పు డో మరణించారు. వారి పేరుతో గుడివాడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్లు సృష్టించడంతో కబ్జా కోరుల బండారం బహిర్గతమైంది. అసలు రైతు అబ్బినేని సాంబశివరావు, మనవడు స మాచార హక్కు చట్టం ద్వారా గుడివాడ సబ్ రిజిస్టార్ ను సమాచారం కోరగా, సదరు స్టాంప్ పేపర్ తమ కార్యాలయం పరిధిలోనిది కాదని, నకిలీదని సమాచారం ఇవ్వడం తో వాస్తవం వెలుగులోకి వచ్చింది.ఇదే తరహాలో సుమారు 200 ఎకరాలకు పైబడి తప్పుడు పత్రాలతో కబ్జాకోరులు భూముల ఆక్రమణకు పాల్పడుతున్నట్లు తేటతెల్లమైంది. తన దగ్గర ఉన్న ఆధారాలతో సాంబశివరావు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

# తీన్మార్ మల్లన్న... కేటీఆర్..

హైదరాబాద్, ఏప్రిల్ 26 తెలంగాణ రాజకీయాల్లో మరోసారి వివాదం తలెత్తింది. కాంగ్రెస్ సస్పెండ్ చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కుమార్(నవనీత్ కౌర్ రావు) తనపై నకిలీ వీడియోలు సృష్టించి సోషల్ మీడియాలో విడుదల చేశారని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి నాయకులు కేటీ రామారావు (కేటీఆర్), జగదీశ్ రెడ్డిలపై కేసు నమోదు చేశారు. ఈ కేసును రద్దు చేయాలని కోరుతూ కేటీఆర్, జగదీశ్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఇరుపక్షాల వాదనలను పరిశీలించిన కోర్టు, తీన్మార్ మల్లన్నకు పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని నోటీసులు జారీ చేసింది. ఈ కేసు రాజకీయ, సామాజిక, మరియు చట్టపరమైన కోణాల నుంచి దృష్టిని ఆకర్షిస్తోంది.తీన్మార్ మల్లన్న, గతంలో జర్నలిస్ట్‌గా, ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్సీగా రాజకీయంగా చురుకుగా ఉన్నారు. ఆయన తన యూట్యూబ్ ఛానెల్, సోషల్ మీడియా ద్వారా ఆఖ నాయకులపై తీవ్ర విమర్శలు చేస్తూ ప్రజాదరణ పొందారు. 2024లో, తన వ్యక్తిగత, రాజకీయ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు నకిలీ వీడియోలు సృష్టించి సోషల్ మీడియాలో విడుదల చేశారని ఆరోపిస్తూ హైదరాబాద్ సైబర్ క్రై మ్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్, జగదీశ్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు.ఈ నకిలీ వీడియోలు మల్లన్నను అనైతిక కార్యకలాపాలతో ముడిపెట్టేలా, అతని రాజకీయ విశ్వసనీయతను దెబ్బతీసేలా రూపొందించబడ్డాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వీడియోలు వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో వైరల్ కావడంతో మల్లన్నకు గణనీయమైన నష్టం

### నకిలీ వీడియోల కేసులో హైకోర్టు నోటీసులు

వాటిల్లిందని ఆయన వాదిస్తున్నారు.చట్టపరమైన చర్య: ఈ ఫిర్యాదు భారతీయ దండనా స్మృతి (ఐపిసి) సెక్షన్ 499 (పరువు నష్టం) మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్, 2000 కింద నమోదైంది.కేటీఆర్, జగదీశ్ రెడ్డి పిటిషన్‌కేటీఆర్, జగదీశ్ రెడ్డి, ఆఖలో కీలక నాయకులుగా, ఈ ఆరోపణలను తప్పుడు, రాజకీయ ప్రేరేపితమైనవిగా తోసిపుచ్చారు. తాము ఈ నకిలీ వీడియోల సృష్టి లేదా విడుదలకు సంబంధం లేమని, మల్లన్న రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా తమపై కేసు నమోదు చేశారని వాదించారు. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ వారు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.పిటిషన్ వాదనలు: మల్లన్న ఆరోపణలకు ఆధారాలు లేవని, ఈ కేసు వారి రాజకీయ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు దాఖలు చేయబడిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసు కొనసాగితే తమపై అనవసర ఒత్తిడి పెరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. హైకోర్టు చర్యలుతెలంగాణ హైకోర్టు ఈ కేసులో ఇరుపక్షాల వాదనలను విన్న తర్వాత, తీన్మార్ మల్లన్నకు నోటీసులు జారీ చేసింది. కోర్టు మల్లన్నను తన ఆరోపణలకు సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ సమర్పించాలని ఆదేశించింది. ఈ కౌంటర్‌లో నకిలీ వీడియోలకు సంబంధించిన ఆధారాలు, వాటిని కేటీఆర్ మరియు జగదీశ్ రెడ్డిలతో ముడిపెట్టే సాక్ష్యాలు ఉండాలని స్పష్టం చేసింది.ఆధారాల అవసరం..కోర్టు వీడియోల ఫోరెన్సిక్ విశ్లేషణ, సాంకేతిక నివేదికలు, మరియు ఇతర సాక్ష్యాలను సమర్పించాలని మల్లన్నను కోరింది. ఈ ఆధారాలు కేసు యొక్క చట్టపరమైన బలాన్ని నిర్ణయిస్తాయి.విచారణ షెడ్యూల్: మల్లన్న కౌంటర్ దాఖలు చేసిన తర్వాత, కోర్టు తదుపరి విచారణ తేదీని నిర్ణయిస్తుంది. ఈ విచారణలో కేటీఆర్ మరియు జగదీశ్ రెడ్డి పిటిషన్‌పై తుది నిర్ణయం తీసుకోబడే అవకాశం ఉంది.తీన్మార్ మల్లన్న పాత్రతీన్మార్ మల్లన్న గతంలో తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా ఃఖీ సర్కారుపై తీవ్ర విమర్శలు చేస్తూ రాజకీయ దృష్టిని ఆకర్షించారు. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసినప్పటికీ ఓటమిపాలైన ఆయన, ఎమ్మెల్సీగా రాజకీయంగా చురుకుగా కొనసాగుతున్నారు. ఆఖ నాయకులపై ఆయన నిరంతర విమర్శలు ఈ కేసుకు రాజకీయ కోణాన్ని జోడించాయి. ఒత్తిడి2023 ఎన్నికల్లో అధికారం కోల్పోయిన ఃఖీ, కాంగ్రెస్ సర్కారు నుండి రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొంటోంది. తీన్మార్ మల్లన్న వంటి నాయకుల ఆరోపణలు, కేసులు ఃఖీనాయకుల రాజకీయ ఇమేజ్‌పై ప్రభావం చూపుతున్నాయి. కేటీఆర్ మరియు జగదీశ్ రెడ్డి వంటి ప్రముఖ నాయకులపై కేసులు వారి రాజకీయ భవిష్యత్తును సవాలు చేస్తున్నాయి.సైబర్ నేరాలపై చట్టాలు : ఈ కేసు సైబర్ నేరాలకు సంబంధించిన చట్టాల అమలు, వాటి సవాళ్లను తెలియజేస్తుంది. నకిలీ వీడియోల సృష్టి విడుదల సైబర్ నేరాల కింద పరిగణించబడుతుంది, కానీ దీనికి సంబంధించిన ఆధారాల సేకరణ మరియు నిరూపణ సంక్లిష్టమైనవి. ఈ కేసు సైబర్ క్రై మ్ విచారణలో సాంకేతిక నైపుణ్యం యొక్క ప్రాముఖ్యతను ఒడ్డి పెడుతుంది.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి : జలాల్



కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 28 : కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల్లో ఉన్న నిరుపేదలు 807 మందికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం 75 గజాల చొప్పున ఇంటి స్థలం ఇచ్చింది. ఆ లబ్ధిదారులకు ఎలాంటి నియమ నిబంధనలు లేకుండా ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని "సేవ్ కొత్తగూడెం– సేవ్ మున్సిపాలిటీ" కన్వీనర్ జలాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం లబ్ధిదారులతో కలిసి మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ కమిటీల్లో మాజీ కౌన్సిలర్ల పెత్తనం ఎక్కువైందని, లబ్ధిదారులకు అన్యాయం చేయాలని కొంతమంది నాయకులు చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనర్హులకు ఇండ్లు ఇస్తే అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఏ వార్డులో ఎంతమందికి ఇండ్లు వచ్చాయో సవివరంగా మున్సిపల్ నోటీసు బోర్డులో పెట్టాలని, ఇండ్ల ఎంపికలో మాజీ కౌన్సిలర్ల ప్రాధాన్యత అస్సలు ఉండకూడదని ఆయన అధికారులను కోరారు.ఇందిరమ్మ కమిటీ సభ్యులు సైతం లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించాలని లేని పక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రామవరం ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, వారికి ఎలాంటి హక్కు పత్రాలు లేకపోవడంతో ఇండ్లు మంజూరయ్యే అవకాశం కనబడడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం పట్టణంలో సైతం స్థలాలకు అతి తక్కువ మందికి పట్టాలు ఉండడంతో ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో తీవ్ర అన్యాయం జరగనున్నట్లు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే అర్హులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణలో చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బస్సు టైర్ల నుంచి మంటలు.. కారు డ్రైవర్ అలర్ట్ చేయడంతో తప్పిన ప్రమాదం



ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 28 : సింగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం ఎల్కతుర్తిలో జరిగిన సభకు వెళుతున్న క్రమంలో పెద్ద ప్రమాదం తప్పింది. అకస్మాత్తుగాబస్సు టైర్ల నుంచి మంటలు చెలరేగాయి. కారు డ్రైవర్ అప్రమత్తం చేయడంతో పెను ప్రమాదం తప్పింది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సింగారం నుంచి బస్సులో 42 మందితో రజతోత్సవ సభకు బయలు దేరారు. బస్సు ముస్తాబాద్ మండల కేంద్రానికి చేరుకోగానే వెనక టైర్ల నుంచి మంటలు వచ్చాయి. ఇది గమనించిన వాహన దారులు బస్సులో ఉన్న వారికి ఈ విషయం తెలిపే ప్రయత్నం చేశారు.అయితే ఓ వైపు బస్సు శబ్ధం, మరోవైపు బస్సులో ఉన్నవాళ్లు మాట్లాడుకుంటూ.. పాటలు పాడుతూ వెళుతుండటంతో వాహనదారులు చెప్తున్న మాటలు వారికి వినపడలేదు. ఈ క్రమంలో బస్సు వెనుక వస్తున్న ఓ కారు డ్రైవర్ మంటలు వస్తున్న విషయాన్ని బస్సులో ఉన్నవారికి చెప్పేందుకు వేగంగా తన కారును బస్సు ముందుకు తీసుకొచ్చి ఆపాడు.ఆ వెంటనే బస్సు డ్రైవర్‌కు ప్రమాదం విషయం తెలియజేశాడు కారు డ్రైవర్. దీంతో బస్సు డ్రైవర్ వెంటనే బస్సులోని గ్రామస్తులను కిందకు దింపి మంటలార్పారు. కారు డ్రైవర్ అందరినీ అప్రమత్తం చేయడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. దీంతో గ్రామస్తులంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత గ్రామస్తులంతా మరో బస్సులో సభకు తరలి వెళ్లారు.

## యెమెన్‌లోని నిర్బంధ కేంద్రంపై అమెరికా వైమానిక దాడులు.. 68 మంది మృతి

యెమెన్ లోని హౌతీ రెబల్స్‌పై అమెరికా భీకర దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా హౌతీల నియంత్రణలో ఉన్న వాయువ్య యెమెన్‌లోని ఆఫ్రికన్ వలసదారుల నిర్బంధ కేంద్రంపై అమెరికా వైమానికి దాడులు చేసింది. ఈ దాడిలో కనీసం 68 మంది మరణించినట్లు స్థానిక మీడియాని ఊటంకిస్తూ ప్రముఖ వార్తా సంస్థ బీబీసీ నివేదించింది. సాదా ప్రావిన్స్‌లో జరిగిన ఈ దాడిలో 47 మంది గాయపడినట్లు పేర్కొంది. చాలా మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపింది. అయితే, ఈ దాడిపై అమెరికా ఇంకా స్పందించలేదు.ఈ నెల 18న కూడా యెమెన్‌లోని కీలక ప్రాంతమైన రాస్ ఇసా చమురు పోర్టు లక్ష్యంగా అమెరికా విరుచుకుపడిన విషయం తెలిసిందే. అగ్రరాజ్యం జరిపిన వైమానిక దాడుల్లో 38 మంది మృతి చెందారు. మరో 102 మందికి గాయాలయ్యాయి. గత నెల 17న కూడా హౌతీలపై అమెరికా వైమానిక దాడులు చేసింది. యెమెన్ రాజధాని సనా, సదా, హౌతీల బలమైన ప్రాంతం అల్‌బేద్, రాడాలపై అమెరికా సేనలు బాంబుల వర్షం కురిపించాయి. ఎర్రసముద్రంలో అగ్రరాజ్య నౌకపైకి హౌతీలు దాడికి సమాధానంగా అమెరికా పెద్దఎత్తున జరిపిన బాంబు దాడుల్లో 31 మంది మరణించగా, 100 మందికి పైగా గాయపడ్డారు. బాంబు దాడులతో ఆయా ప్రాంతాలు భూకంపం వచ్చినట్టు కంపించిపోయాయని స్థానికులు తెలిపారు.కాగా, 'మీ టైం అయిపోయింది. ఈ రోజు నుంచే మీ దాడులను నిలిపివేయండి. అలా చేయకపోతే ఇంతకుముందెన్నడూ చూడని విధంగా నరకాన్ని చవిచూస్తారు. తమ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకోకుంటే ఎప్పుడు చూడని రీతిలో బాంబుల వర్షం కురిపిస్తాం. ప్రపంచంలోని జలమార్గాల్లో అమెరికా వాణిజ్య, నౌకాదళ నౌకలు స్వేచ్ఛగా వెళ్లకుండా ఏ ఉగ్రశక్తీ ఆపలేదు' అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హౌతీలను హెచ్చరించిన విషయం తెలిసిందే. అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలతో ఈ ఏడాది మార్చి నుంచి ఇప్పటి వరకూ 800 కంటే ఎక్కువ లక్ష్యాలను ఛేదించినట్లు అమెరికా ప్రకటించింది. అంతేకాక వందల మంది హౌతీలు హతమయ్యారని మిలిటరీ కమాండ్ ఓ ప్రకటనలో తెలిపింది.

## పీవీ ఎక్స్ ప్రెస్ వే లో ఢీకొన్న కార్లు

రంగారెడ్డి,రాజేంద్రనగర్ పీవీ ఎక్స్ ప్రెస్ వే పై ప్రమాదం జరిగింది. పిల్లర్ నంబర్ 280 వద్ద రెండు కార్లు ఢీకొన్నాయి. కార్లు ఫల్టీలు కొట్టి ఒకదానిపై ఒకటి పడ్డాయి. మెహదీపట్నం నుండి ఆరంగర్ వైపు వెళ్తుండగా ఘటన జరిగింది. ఒక డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి.

# మే 1 నుంచి జూన్ 10 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ఏప్రిల్ 28 జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థుల కోసం మే 1 నుంచి జూన్ 10 వరకు ఉచితంగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం తెలిపారు. వేసవి సెలవులలో జిల్లాలోని అన్ని గ్రామాలలో 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థుల కోసం 400 మంది వాలంటీర్లతో 305 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గం.వరకు సమ్మర్ క్యాంప్ ఉంటుందని అన్నారు. ఈ సమ్మర్ క్యాంపుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు ఉండదని, పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నామని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ సమ్మర్ క్యాంపు నిర్వహించ డం జరుగుతుందని, వాలంటీర్లు విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా గైడేన్స్ ఇస్తారని, సమ్మర్ క్యాంపులో అందు బాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలపై మంచి ప్రభావం పడే విధంగా చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు గొప్ప లక్ష్యాలను ఏర్పరచు కోవడం నేర్పాలని, సమ్మర్ క్యాంపు ఉల్లాస వంతంగా నిర్వహిస్తూ జీవితానికి అవసరమైన ముఖ్య పాఠాలను బోధించ డం, క్రీడలు, నీతి కథలు చెప్పడం, చదువు ప్రాముఖ్యత వివరించడం, విలువలు, మోరల్స్ బోధిస్తామని కలెక్టర్ తెలిపారు. సమ్మర్ లో జరిగే సమ్మర్ క్యాంపును 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులు పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా సమ్మర్ క్యాంప్ కు పంపాలని, వాలంటీ ర్లకు గౌరవ వేతనం కూడా ఇవ్వడం జరుగుతుందని ఈ సమ్మర్ క్యాంప్ ను అందరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# ఉపాధి కూలీలను శ్రమదోపిడికి గురి చేస్తున్న ప్రభుత్వాలు

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్**

మంథని ఏప్రిల్ 26 ఉపాధి కూలీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రమదోపిడికి గురి చేస్తున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్ ఆరోపించారు.సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంథని మండలం తోట గోపయ్య పల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ పనులను సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ వేసవి కాలంలో కూలీలు ఎండలో మూడు కిలోమీటర్లు కాలినడకన నడిచి వెళ్లి అడవి ప్రాంతంలో ఉపాధి హామీ పనులు చేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. ఇంత దూరం ఎర్రటి ఎండలో కాలినడకన వచ్చి పనిచేసిన కూలి గిట్టుబాటు కావడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాయని విమర్శించారు.వారం వారం ప్లే స్లిప్పులు వేతనాలు విడుదల చేసి సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు

# అధికార దాహం కోసమే నిన్నటి సభ....

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

రంగారెడ్డి ఏప్రిల్ 28 రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... నిన్నటి సభ కేవలం అధికార దాహం కోసమే అన్నారు. కెసిఆర్ మాటల్లో అబద్దాలు తప్ప ఏమి లేవన్నారు. తెలంగాణ ఉద్యమం సమయం లో చెప్పిన మాటలన్నీ గాలికొదిలేసిన ఘనత కెసిఆర్ ది అన్నారు. మిగులు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. బి ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో చెప్పిన హామీలేవి నెరవేరాలేదన్నారు. పదేళ్లలో వంద అబద్దాలు ఆడారన్నారు.

దళిత సీఎం, 3 ఎకరాలు, నిరుద్యోగ భృతి ఇలా ఎన్నో హామీలు గాలికొదిలారు కాబట్టే ప్రజలు అధికారం దూరం చేశారన్నారు. తెలంగాణ లో ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలు నీళ్లిస్తామన్నారు. దక్షిణ తెలంగాణ ను గాలికొదిలేసారన్నారు. లక్ష్మి దేవి పల్లి రిజర్వాయర్ ను రెండేళ్లలో పూర్తి చేస్తామని పదేళ్లు పాలించినా, 30% కూడా పూర్తి చేయలేదన్నారు. కాళేశ్వరం కేవలం కలక్షన్ల కోసమే అన్నారు.

## ఏహల్గామ్ ఘటన దేశాన్ని కుదిపేసింది.. ఎలా క్షమాపణలు చెప్పాలో తెలియడం లేదు: సీఎం ఒమర్ అబ్దుల్లా

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని పెహల్గామ్‌లో ఉన్న బైసరాన్‌లో ఉగ్రదాడి జరిగిన ఘటనలో 26 మంది పర్యాటకులు మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే ఇవాళ ఆ రాష్ట్ర అసెంబ్లీలో ప్రత్యేక నివాళి అర్పించారు. సీఎం ఒమర్ అబ్దుల్లా ఆ సభలో మాట్లాడుతూ ఆ దాడిని ఖండించారు. ఉత్తరం నుంచి దక్షిణం



వరకు, తూర్పు నుంచి పశ్చిమం వరుకు.. అరుణాచల్ నుంచి గుజరాత్ వరకు, కశ్మీర్ నుంచి కేరళ వరకు .. ఈ దాడి వల్ల అందరూ చలింపోయారన్నారు. ఇలాంటి దాడులు ఎన్నోచూశామని, అమర్‌నాథ్ క్యాంప్, దోహాలోని పలు గ్రామాలు, కశ్మీరీ పండిట్లు, సిక్కులపై గతంలో జరిగాయని, కానీ బైసరాన్ దాడికి ముందు చాలా గ్యాప్ వచ్చిందని, 21 ఏళ్ల తర్వాత ఇంత పెద్ద స్థాయిలో సాధారణ పౌరులపై అటాక్ జరిగిందని సీఎం ఒమర్ అన్నారు.పెహల్గామ్ దాడి ఘటన బాధిత కుటుంబాలకు ఎలా క్షమాపణలు చెప్పాలో అర్థం కావడం దనలేదని సీఎం అన్నారు. పర్యాటకులకు ఆతిథ్యం ఇచ్చామని, టూరిస్టులను క్షేమంగా వెనక్కి పంపడం తన బాధ్యత అని, కానీ అలా చేయలేపోయానని, క్షమాపణలు కోరేందుకు తన వద్ద మాటలు లేవని సీఎం ఒమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరు కూడా ఆ దాడికి సపోర్టు ఇవ్వరని, ఇది మమ్మల్ని చుట్టివేసిందని, ఈ సమయంలో ఓ ఆశా రేఖ కోసం ఎదురుచూస్తున్నామని, గత 26 ఏళ్లలో ఓ దాడిని ఖండిస్తూ ఇలా భారీ సంఖ్యలో జనం నిరసన వ్యక్తం చేయడం చూడలేదని సీఎం ఒమర్ పేర్కొన్నారు.

# కొండల్లో, గుట్టల్లో జల్లెడ పడుతున్నారు

వరంగల్ , ఏప్రిల్ 28 కర్రెగుట్టల్లో భద్రతా దళాల కూంబింగ్ ఆరో రోజూ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కొత్త కొత్త విషయాలు వెలుగు లోకి వస్తున్నాయి. తాజాగా జవాన్లు భారీ సొరంగాన్ని గుర్తించారు. మావోయిస్టులు ఇన్నాళ్లు ఇక్కడే తలదాచుకున్నట్టు అనుమానిస్తున్నారు. హిడ్మా తప్పించుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్టల్లో ఆరో రోజూ కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల కోసం బ్లాక్ హిల్స్ అడవుల్లో ముమ్మరంగా గాలింపు చేపట్టారు. ఈ గుట్టలను అన్నివైపుల నుంచి భద్రతా బలగాలు చుట్టుముట్టారు. ఈ నేపథ్యంలో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. భద్రతా బలగాలు భారీ సొరంగాన్ని గుర్తించాయి. దాదాపు వెయ్యి మంది వరకు తలదాచుకునేందుకు వీలుగా దీని నిర్మాణం ఉందిగుట్టలో పెద్ద మైదానంతో విశాలంగా ఉన్న సొరంగాన్ని జవాన్లు గుర్తించారు. ఇందులో నీటి వసతి, ఇతర సౌకర్యాలున్నట్లు తెలుస్తోంది. కొన్ని నెలల పాటు మావోయిస్టులు ఈ సొరంగంలోనే ఉన్నట్లు భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. అటు ఈ గుట్టల్లో పెద్ద సంఖ్యలో ఉన్న మావోయిస్టులు కూడా డీహైడ్రేషన్‌కు గురయ్యారని, వారి పరిస్థితి విషమంగా మారుతోందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి.నిరంతరం జరుగుతున్న ఈ ఆపరేషన్ కారణంగా.. మావోయిస్టులు ఆహారం కోసం ఇబ్బందులు పడుతూ ఉండొచ్చని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. మావోయిస్టులు ప్రస్తుతం దాక్కున్న అన్ని కొండలను చుట్టుముట్టే వరకు.. ఈ ఆపరేషన్ కొనసాగించాలని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ములుగు జిల్లా వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలుకొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగుతోంది.ఎంతో కష్టపడి కొంతమేరకు ఎక్కగలిగిన బలగాలు.. మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి. ఇప్పటి వరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

ఈ నేపథ్యంలోనే శనివారం భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతిచెందినట్లుగా ప్రచారం జరిగింది. కానీ అధికారిక ప్రకటన వెలువడలేదు.మరోవైపు కర్రెగుట్టల నుంచి మోస్ట్ వాంటెడ్ హిడ్మా సహా.. మావోయిస్టు దళాలు తప్పించుకున్నట్టు తెలుస్తోంది. భద్రతా బలగాల రాకను పసిగట్టి మకాం మార్చినట్లు సమాచారం. ఈ ఆపరేషన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మహిళా మావోయిస్టులు తప్ప మరెవరూ చనిపోలేదని.. పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. ఎండలు మండుతున్న వేళ ఆపరేషన్ చేపట్టిన బలగాలు కూడా నీరసించిపోతున్నాయి. రోజుల తరబడి నడకతో 100 మందికి పైగానే జవాన్లు వడదెబ్బ, డీహైడ్రేషన్‌కు గురయ్యారని తెలుస్తోంది.ములుగు జిల్లా వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని.. ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలుకొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగుతోంది.రుద్రారం వరకు 90 కిలోమీటర్ల పొడవున ఉన్న కర్రెగుట్టలను తమ అధీనంలోకి తెచ్చుకునేందుకు.. బలగాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. దట్టమైన అడవులను జల్లెడ పడుతూ కొండలపైకి చేరుకునే ప్రయత్నం చేస్తున్నాయి.భద్రతా బలగాలు అతి కష్టం మీద శనివారం సాయంత్రం కొంతమేరకు గుట్టలపైకి ఎక్కగలిగాయి. మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి.ఈ ప్రాంతంలో ఆపరేషన్ ప్రారంభించిన తర్వాత.. ఇప్పటి వరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు చెబుతున్నారు.కూంబింగ్ జరుగుతుండగా.. శనివారం భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతిచెందినట్లుగా ప్రచారం జరిగింది. కానీ.. ఇటు తెలంగాణ, అటు ఛత్తీస్‌గఢ్ పోలీస్ ఉన్నతాధికారులు నిర్ధారించలేదు.కర్రెగుట్టల అభయారణ్యంలో ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్‌ల ఏర్పాటు వేగంగా సాగుతున్నట్లు తెలుస్తోంది. నక్సల్స్‌కు కంచుకోటగా ఉన్న అబూజ్‌మడ్‌ను వీటితోనే ఛిన్నాభిన్నం చేశారు. అదే తరహాలో ఇక్కడా ఎఫ్‌ఓబీలు నెలకొల్పి మావోయిస్టులను నిలువరించాలని ప్రణాళిక రూపొందించినట్లు తెలుస్తోంది.బ్లాక్ హిల్స్ సమీపంలో ఇప్పటికే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీమారంపాడు, పూజారికాంకేర్, నంబి, గల్గం, తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుగుప్పలో బేస్ క్యాంపులు కొనసాగుతున్నాయి.ప్రస్తుతం కర్రెగుట్టల కు అనుబంధంగా ఉన్న పాముసూరు, తడపల, పెనుగోలు ప్రాంతాల్లో వాటి ఏర్పాటు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ క్యాంపుల్లో దాని పరిధికి అనుగుణంగా 500 నుంచి 1000 మంది జవాన్లతో భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌లో.రక్షణ దళానికి చెందిన అత్యాధునిక హెలికాప్టర్లు కీలక భూమిక పోషిస్తున్నాయి. నిత్యం గుట్టలపై చక్కర్లు కొడుతున్నాయి. మావోయిస్టులు బంకర్లలో దాక్కున్నారన్న అనుమానంతో వారిని బయటకు రప్పించేందుకు పెద్దఎత్తున బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్‌లను వినియోగిస్తున్నట్లు సమచారం.డజన్ల సంఖ్యలో అధునాతన డ్రోన్లతో బ్లాక్ హిల్స్‌ను నిశితంగా పరిశీస్తున్నారు. ఈ ఆపరేషన్ మరో వారంపాటు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. బలగాలకు అందుకు సరిపడా సామాగ్రిని సిద్ధం చేసి పంపారు. ఈ ఆపరేషన్‌తో సమీప గిరిజన గ్రామాలు వణికిపోతున్నాయి.

# వేగవంతంగా ఇందిరమ్మ ఇళ్లు



హైదరాబాద్, ఏప్రిల్ 26 ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా రెండో దఫా గృహాల నిర్మాణాల కోసం లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఓవైపు పైలెట్ గ్రామాల్లో పునాది స్థాయి దాటిన ఇళ్లకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసిన సర్కారు.. మిగిలిన ప్రాంతాల్లోనూ నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు చేపడుతోంది.ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి ఇప్పటికే పైలెట్ గ్రామాల్లో ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. మిగతా గ్రామాల్లో అర్హులను గుర్తించేందుకు సర్వే బృందాలు రంగంలోకి దిగాయి. ఒక్కో మండలాన్ని జిల్లా స్థాయి అధికారి పర్యవేక్షిస్తున్నారు. ప్రతి గ్రామంలో.. గెజిటెడ్ స్థాయి అధికారి సుమారు 200 దరఖాస్తులను సర్వే చేస్తున్నారు. దీనికి సంబంధించిన ముఖ్యమైన 10 అంశాలు ఇలా ఉన్నాయిరెండో దఫా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపునకు సంబంధించి అర్హతలు ఏంటి, జాబితాలో అనర్హులు ఎంతమంది ఉన్నారో సర్వే ద్వారా తేల్చనున్నారు..దరఖాస్తుదారు వృత్తి, ప్రస్తుత ఇంటి స్థితిగతులు, ఇంటి నిర్మాణానికి సొంత జాగా ఉందా.. ఒకవేళ స్థలం ఉన్నా దానికి సంబంధించిన పట్టా, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఉన్నాయా పరిశీలిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అయితే దరఖాస్తు చేసుకున్న వారి ఆదాయం నెలకు రూ.15,000, పురపాలికలు, నగరాల్లో రూ.25,000లోపు ఉందా.. అంతకన్నా ఎక్కువ సంపాదిస్తున్నారా అనే వివరాలను జాబితాలో పొందుపరుస్తున్నారు.గ్రామాల్లో దరఖాస్తుదారు కుటుంబం స్థానికంగానే నివాసముంటుందా, నగరపాలిక/పురపాలికల్లో అయితే ఐదేళ్లుగా నివాసముంటున్నారా లేదా అనే సమాచారం సేకరిస్తున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేనివారిని.. ఈ సర్వే ద్వారా అనర్హుల జాబితాలో చేర్చనున్నారు. క్షేత్రస్థాయిలో గెజిటెడ్ అధికారి సర్వే చేసి అర్హులుగా గుర్తించి ధ్రువీకరించిన వారికే రెండో దఫాలో ఇందిరమ్మ ఇళ్లు దక్కనున్నాయి.ప్రభుత్వం ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయించింది. తొలి దఫాలో భాగంగా ప్రతి మండలానికో గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద అధికారులు ఎంపిక చేసి అర్హులైన వారి ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించారుప్రస్తుతం అధికారుల సర్వే పూర్తయ్యాక జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ధ్రువీకరించిన దరఖాస్తుదారులకే.. ఇళ్లు దక్కనున్నాయి. ఈ నెల 30 వరకు అర్హతల పరిశీలన ప్రక్రియ పూర్తికానుంది. మే 2 వరకు లబ్ధిదారుల జాబితాను గ్రామ, పురపాలిక, నగరపాలిక కార్యాలయాల్లో ప్రదర్శిస్తారు.రెండో దఫా ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హులను గుర్తించే ప్రక్రియ సాగుతోంది. ఒక్కో గెజిటెడ్ అధికారి 150 నుంచి 200 దరఖాస్తులను సర్వే చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక జిల్లాలోని అర్హుల జాబితాను తొలుత కలెక్టర్‌కు అందజేస్తాం. అక్కడి నుంచి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికి చేరుతుంది. లబ్ధిదారుల తుది జాబితాలను ప్రదర్శించి ఇళ్లు మంజూరు చేస్తాం' అని అధికారులు చెబుతున్నారు.ఈ పథకం కింద అర్హులైన పేద కుటుంబాలకు ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తారు. ఇది పూర్తిగా సబ్సిడీ రూపంలో ఉంటుంది. ఇల్లు లేని వారికి ఉచితంగా స్థలం లేదా స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తారు.ఇంటి నిర్మాణం పూర్తయిన దశలను బట్టి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాకు నేరుగా నగదు బదిలీ చేస్తారు. సాధారణంగా నిధులు మూడు లేదా నాలుగు విడతలుగా విడుదల చేస్తారు. కొన్ని నివేదికల ప్రకారం.. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లిస్తారని తెలుస్తోంది.

# మైనంపల్లి వ్యాఖ్యలతో రాజకీయ రగడ!




హైదరాబాద్, ఏప్రిల్ 28 తెలంగాణ రాజకీయ వేదిక మరోసారి ఉత్కంఠకు కేంద్రబిందువైంది. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) వరంగల్‌లో నిర్వహించబోయే సభ కాంగ్రెస్ నాయకులలో ఆందోళన రేకెత్తిస్తోంది. కేసీఆర్ ఏం మాట్లాడతారు, ఎలాంటి రాజకీయ వ్యూహాలను ప్రకటిస్తారనే టెన్షన్ కాంగ్రెస్ శిబిరంలో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో, బీఆర్ఎస్ నాయకుడు హరీశ్ రావు, 'వచ్చే ఎన్నికల్లో అధికారం బీఆర్ఎస్‌దే' అని ధీమా వ్యక్తం చేస్తూ కాంగ్రెస్‌ను సవాల్ చేశారు. అదే సమయంలో, మెదక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, 'కేసీఆర్ అందరి నెత్తిమీద రూ.2 లక్షల అప్పు చేసి ఎత్తుకొని వెళ్లిపోయాడు' అని వివాదాస్పద వ్యాఖ్య చేసి, రాజకీయ చర్చలను మరింత రసవత్తరం చేశారు.బీఆర్ఎస్ 25వ వార్షికోత్సవ సందర్భంగా వరంగల్‌లో నిర్వహించబోయే కేసీఆర్ సభ తెలంగాణ రాజకీయాల్లో కీలక ఘట్టంగా మారింది. కేసీఆర్ తన ప్రసంగంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను లేవనెత్తి, కొత్త హామీలతో ప్రజలను ఆకర్షించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ మౌనం వీడి, సభల ద్వారా ప్రజల్లోకి వెళ్తుండటం కాంగ్రెస్ నాయకులను కలవరపెడుతోంది. కేసీఆర్ గతంలో తన వాగ్ధాటితో ప్రజలను సమర్థవంతంగా ఆకర్షించిన చరిత్ర ఉంది.ఈ సభలో కాంగ్రెస్ హామీలైన ఆరు గ్యారంటీల అమలులో జాప్యం, రైతు రుణమాఫీ వైఫల్యం, మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్‌పై విమర్శలను కేసీఆర్ ప్రధాన అస్త్రాలుగా ఉపయోగించవచ్చు. బీఆర్ఎస్ నాయకులు ఈ సభను బోనాలు, బతుకమ్మ వంటి సాంస్కృతిక ఉత్సవాలతో పోల్చుతూ, ప్రజలు భారీగా హాజరవుతారని ధీమా వ్యక్తం చేస్తున్నారు.మెదక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేస్తూ, 'కేసీఆర్ అందరి నెత్తిమీద 2 లక్షల అప్పు చేసి ఎత్తుకొని వెళ్లిపోయాడు' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్య రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక భారం గురించి సూచిస్తూ చేసినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర అప్పు 2014లో 75,577 కోట్ల నుంచి?2023 నాటికి 7 లక్షల కోట్లకు పెరిగిందని ఆరోపిస్తున్నారు.మైనంపల్లి వ్యాఖ్యలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండించింది. మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి మైనంపల్లి వ్యాఖ్యలపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మైనంపల్లి వ్యాఖ్యలను సోషల్ మీడియాలో ఖండిస్తూ పోస్ట్ చేసిన బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్త మ్యాకల నర్సింగ్‌రావుపై పోలీసులు దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి, దీనిపై కేటీఆర్ స్పందించి నర్సింగ్ రావుకు అండగా నిలిచారు.మరోవైపు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి, 'టెన్షన్ పడవద్దు, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది' అని ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు బీఆర్ఎస్ క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపాయి. హరీశ్ వ్యాఖ్యలు కాంగ్రెస్‌పై రాజకీయ ఒత్తిడిని పెంచుతూ, బీఆర్ఎస్ ఇంకా రాజకీయంగా బలంగా ఉందని సందేశం ఇస్తున్నాయి.కేసీఆర్ సభ ద్వారా బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.ఆరు గ్యారంటీల విమర్శ: కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో జాప్యం, రైతు రుణమాఫీలో వైఫల్యాలను బీఆర్ఎస్ ప్రధాన ఆయుధంగా ఉపయోగించనుంది.కేసీఆర్ వరంగల్ సభ తెలంగాణ రాజకీయాల్లో కొత్త రణరంగానికి నాంది పలకనుంది. మైనంపల్లి రోహిత్ వివాదాస్పద వ్యాఖ్యలు బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచాయి. హరీశ్‌రావు ధీమా, కేటీఆర్ సామాజిక మాధ్యమ వ్యూహం, కేసీఆర్ రాజకీయ అనుభవంతో బీఆర్ఎస్ అధికార పీఠం వైపు అడుగులు వేస్తోంది. అదే సమయంలో, కాంగ్రెస్ ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి కొత్త వ్యూహాలను రూపొందించాల్సి ఉంది. కేసీఆర్ సభ ఒక రాజకీయ సందేశం మాత్రమే కాదు, తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ ఇచ్చే భరోసా మరియు కాంగ్రెస్‌కు హెచ్చరిక కూడా. రాబోయే రోజుల్లో ఈ రాజకీయ చర్చలు ఎలాంటి మలుపు తీసుకుంటాయో చూడాలి

# ఏపీలో 9 రకాల స్కూల్స్

విజయవాడ, ఏప్రిల్ 28, ఏపీలో కూటమి ప్రభుత్వం విద్యారంగ సంస్కరణలు చేపట్టింది. గత వైసీపీ ప్రభుత్వంలో తీసుకొచ్చిన 117 జీవో రద్దు చేసి మొత్తం 9 రకాల బడుల విధానం అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అధికారులు ప్రాథమిక జాబితాను రూపొందించారు.కూటమి ప్రభుత్వం విద్యారంగ సంస్కరణలపై దృష్టి పెట్టింది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ-117ను రద్దు చేసి, దానికి ప్రత్యామ్నాయంగా 9 రకాల పాఠశాలలు తీసుకురాబోతుంది. ఇందుకు సంబంధించి అధికారులు ప్రాథమిక జాబితాను రూపొందించారు. ఇప్పటి వరకు ఉన్న 6 రకాల బడులు స్థానంలో మరో మూడు జోడించి 9 రకాల బడుల విధానం అమలు చేయనున్నారుఉన్నత పాఠశాలలో 4 రకాలు, ప్రాథమిక పాఠశాలల్లో 45 మంది లోపు ఉంటే బేసిక్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుగా పిలుస్తారు. 45 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే తరగతికొక టీచర్‌ను కేటాయిస్తారు. వీటిని ఆదర్శ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుగా పిలుస్తారు. 1-10 తరగతులుంటే బేసిక్, ఆదర్శ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు 900 వరకు ఏర్పాటు చేయనున్నారు.కొన్ని ప్రాథమికోన్నత స్కూల్స్, ఇంటర్మీడియట్‌తో కలిపి హైస్కూల్ ప్లస్‌లుగా కొనసాగిస్తారు. క్షేత్రస్థాయి పరిస్థితుల కారణంగా 240కి పైగా ప్రాథమికోన్నత బడులను కొనసాగించాలని విద్యాశాఖ నిర్ణయించింది.ముందుగా 5 రకాల బడులను తీసుకురావాలని భావించినప్పటికీ క్షేత్రస్థాయి పరిస్థితుల నేపథ్యంలో మొత్తం 9 రకాలు పాఠశాలలను ఏర్పాటు చేయనున్నారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి నూతన బడుల విధానం అమల్లోక రానుంది.9 రకాల బడులు అంగన్‌వాడీలను మార్పు చేసి ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్- 1, 2 (ఎల్‌కేజీ, యూకేజీ) బడులను శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్ గా ఏర్పాటు చేస్తారు. వీటిని మహిళా శిశు సంక్షేమ శాఖ నిర్వహించనుంది.ప్రీ ప్రైమరీ-1, 2తో పాటు ఒకటి, రెండో తరగతులు కలిపి ఫౌండేషన్ పాఠశాలలుగా పిలుస్తారు.పీపీ-1, 2తోపాటు 1-5 తరగతులు ఉండే పాఠశాలలను బేసిక్ ప్రైమరీ స్కూల్స్ గా ఏర్పాటు చేస్తారు. 1-5 తరగతుల్లో 45 మందిలోపు పిల్లలుంటే వాటిని బేసిక్ ప్రైమరీ స్కూల్స్ గా పరిగణిస్తారు.పీపీ-1, 2, ఒకటి నుంచి ఐదో తరగతి వరకూ ఉండి, 45 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులుంటే ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా పరిగణిస్తారు.ప్రాథమికోన్నత పాఠశాలలు కొనసాగనున్నాయి. 6, 7, 8 తరగతుల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా కొన్నింటిని ఉన్నత పాఠశాలలుగా, మరికొన్నింటిని ప్రాథమిక పాఠశాలలుగా పరిగణిస్తారు.6 నుంచి 10 తరగతులు వరకు ఉన్నత పాఠశాలలు ఉంటాయి.1-10 తరగతులు ఉంటే బేసిక్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుగా పరిగణిస్తారు. జీఓ-117 రద్దుతో 3, 4, 5 తరగతులను వెనక్కి తీసుకొచ్చి వీటికి 1, 2 తరగతులను జోడించారు.1-10 తరగతులు ఉంటే ఆదర్శ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేసి, ప్రాథమిక బడుల్లో 45 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉంటే తరగతికి ఒక్క ఉపాధ్యాయుడిని కేటాయిస్తారు.రాష్ట్రంలో మొత్తం 294 హైస్కూల్ ప్లస్‌లు కొనసాగిస్తారు. వీటిల్లో 1-12 లేదా 6-12 తరగతులు ఉంటాయి.

# ఇప్పుడు గౌతమ్ సవాంగ్ వంతు

విజయవాడ, ఏప్రిల్ 28, వైసీపీ హయాంలో తప్పులు చేశారని.. అవినీతికి పాల్పడ్డారని.. ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు ఐపీఎస్ అధికారులను కూటమిసర్కారు విచారిస్తున్న విషయం తెలిసిందే. వీరిపై కీలక నిర్ణయాలు తీసుకుని జైళ్లకు కూడా పంపిస్తోంది. ఇటీవల గుంటూరుకు చెందిన శ్రీలక్ష్మి బాలాజీ స్టోన్ క్రషర్ యజమా నిని మాజీ మంత్రి విడదల రజనీ బెదిరించి.. రూ.2.2 కోట్ల రూపాయలను గుంజిన వ్యవహారంలో ఐపీఎస్ అదికారి పల్లె జాషువాను విచారించిన విషయం తెలిసిందే. దీనిపై మరింత కూపీ లాగుతున్నారు.ఇక, ముంబైకి చెందిన.. నటి జెత్వానీని అన్యాయంగా ఏపీకి తీసుకువచ్చి.. విజయవాడలో నిర్బంధించి.. ఆమెను, ఆమె కుటుంబాన్ని వేధించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐపీఎస్.. సీతారామాంజ నేయులును కూడా.. పోలీసులు అదుపులోకి తీసుకోవడం.. జైలుకు తరలించడం తెలిసిందే. ఇలా.. అప్పట్లో దూకుడుగా వ్యవహరించిన ఐపీఎస్‌ల ను కూటమి సర్కారు తనదైన శైలిలో విచారిస్తుంది. ఇక, ఈ పరంపరలో మరో పేరు తెరమీదికి వచ్చింది.అదే.. గౌతం సవాంగ్. వైసీపీ హయాంలో ఏపీడీజీపీగా పనిచేసిన గౌతం సవాంగ్.. అనేక ఆరోపణలు ఎదు ర్కొన్నారు. ముఖ్యంగా డీజీపీగా ఉన్న సమయంలో చంద్రబాబుపై రాళ్లదాడి జరిగినప్పుడు.. టీడీపీ ఆఫీసుపై వైసీపీ నాయకులు దాడులు చేసినప్పుడు ఆయన రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని టీడీపీ నేతలు చెబుతున్నారు. రాళ్ల దాడిని ప్రజాస్వామ్యంలో భావ ప్రకటన కింద చూడాలని ఆయన వ్యాఖ్యలు చేసిన విషయాన్ని చెబుతున్నారు. అదేవిధంగా సీఎం చంద్రబాబు ఇంటిపై దాడి చేసేందుకు ప్రయత్నించిన.. మాజీ మంత్రి జోగి రమేష్ ఉదంతాన్ని కూడా ఆయన లైట్ తీసుకున్నారు.మరీ ముఖ్యంగా విశాఖలో మత్తు వైద్య నిపుణుడు.. డాక్టర్ సుధాకర్‌పై పోలీసులు ప్రదర్శించిన దాష్టీకం పై కూడా.. అప్పటి డీజీపీగా సవాంగ్ ఖండించకపోవడాన్ని గుర్తు చేస్తున్నారు. కట్ చేస్తే.. ఈ విషయాలు ఎలా ఉన్నా.. తాజాగా.. ఏపీపీ ఎస్సీలో వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలను .. అవినీతిని ప్రభుత్వం వెలికి తీస్తోంది. డీజీపీగా ఉన్న సవాంగ్‌ను అనూహ్యంగా జగన్.. ఏపీపీఎస్సీ చైర్మన్‌ను చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గ్రూప్-1 పరీక్ష సహా.. నియామకాలపై పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే కోట్ల రూపాయల ముడుపులు చేతులు మారినట్టు కూడా.. వార్తలు వెలువడ్డాయి. తాజాగా ఈ విషయాలపై కూడా.. సర్కారు దృష్టి పెట్టింది. మొత్తంగా.. ఇప్పుడు గౌతం సవాంగ్ వంతు వచ్చిందని.. పోలీసు వర్గాలు చెబుతున్నాయి.



# గంటా వర్సెస్ విష్ణుకుమార్ రాజు



విశాఖపట్టణం, ఏప్రిల్ 28, విశాఖ సిటీలో కూటమి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, గంటా శ్రీనివాసరావు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇటీవల ఫిలింనగర్ క్లబ్ లీజ్ విషయంలో విష్ణుకుమార్ రాజు కలెక్టర్ కు లేఖ రాశారు. అయితే ఆ వ్యవహారం ది భీమిలి నియోజకవర్గం పరిధిలోకి వస్తుందని.. తనకు తెలియకుండా లీజు వ్యవహారాన్ని కలెక్టర్ దృష్టికి ఎలా తీసుకెళ్లారని అంటూ విష్ణు కుమార్ పై మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ ఫైర్ అయ్యారు. ఈ లీజు వ్యవహారాన్ని కలెక్టర్ దృష్టికీ తీసుకెళ్లే సమయంలో మీరు అందుబాటులో లేరని.. గంటా శ్రీనివాస్ కు క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు విష్ణు కుమార్. ఓ కార్యక్రమంలో గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు. ఆ సమయంలో గంటా కారులో కూర్చొని సీరియస్ గా మాట్లాడుతుంటే.. విష్ణు కుమార్ రాజు కారు పక్కనే నిలబడి సమాధానం చెబుతూ ఉన్నారు. ఈ తతంగాన్ని మీడియా వీడియోలు తీసింది. గంటా శ్రీనివాసరావు మాత్రం వినకుండా కేకలు వేస్తూ వాహనంలో కూర్చొని మరింత ఆగ్రహంతో స్పందించారు. ఈ క్రమంలో తోటి నేతలు సర్ది చెప్పే ప్రయత్నం చేయగా.. గంటా అదేం పట్టించుకోకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారు. 2014లో విశాఖ ఫిల్మ్ క్లబ్ ను ఏర్పాటు చేశారు. సినిమా , సాంస్కృతిక కార్యకలాపాల ప్రభుత్వం నుండి భూమిని లీజుకు తీసుకుంది. ఈ భూమి విలువైన బీచ్ రోడ్డు ప్రాంతంలో ఉండటం వల్ల, దీనిపై రాజకీయ నాయకులు , వివిధ గ్రూపుల దృష్టి పడింది. వైఎస్ఆర్‌సీపీ హయాంలో క్లబ్ పాలకవర్గం మారిపోయింది. విజయసాయిరెడ్డి కనుసన్నల్లో ఈ వ్యవహారాలు నడిచాయని చెబుతారు. 2024 జూన్‌లో, క్లబ్‌లోని "వైఎస్ఆర్ లాన్స్" అనే పేరును క్లబ్ సభ్యులు తొలగించారు. గత వైసీపీ ప్రభుత్వం క్లబ్‌పై ఒత్తిడి చేసి, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి పేరుతో బోర్డు ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ చర్యను క్లబ్ సభ్యులు వ్యతిరేకించారు, వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత, ఈ పేరును తొలగించారు.ఈ క్లబ్ లీజు వ్యవహారంలో ఏం జరిగిందో కానీ గంటా శ్రీనివాసరావు మాత్రం.. విష్ణుకుమార్ రాజు జోక్యాన్ని సహించలేదు. ఆయన తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఆ క్లబ్ భీమిలి నియోజవర్గంలోకి రావడమే కాదు ఆ క్లబ్ ఏర్పాటులో గంటా శ్రీనివాసరావు కూడా కీలక పాత్ర పోషించారు. విష్ణుకుమార్ రాజు క్షమాపణలు చెప్పినందున .. ఈ వ్యవహారంలో ఇంతటితో సద్దుమణిగిపోయి ఉంటుందని భావిస్తున్నారు.

# అమరావతికి మహర్దశ

అమరావతి, ఏప్రిల్ 28 ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన ఖరారయింది. మే 2వ తేదీన ప్రధాని అమరావతి పర్యటనకు వస్తున్నారు. రాజధాని పునర్మిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం కూడా అధికారికంగా ప్రకటిచింది. ప్రధాని సాయంత్రం నాలుగు గంటలకు అమరావతికి చేరుకుని దాదాపు రెండు గంటల పాటు అక్కడే ఉంటారు. అయితే ప్రధాని మోదీ ఈసారి కీలక ప్రకటనలు చేయనున్నారని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ కు గత ఐదేళ్లుగా రాజధాని లేకుండా పోయింది. అమరావతిలో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి. 2014లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిన తర్వాత వచ్చి నాలుగు మాటలు, మూట మట్టి ఇచ్చి, నీళ్లు ఇచ్చిపోయారన్న విమర్శలు అప్పట్లో బలంగానే వినిపించాయి. పరిస్థితులు వేరుగా ఉండటంతో... అయితే 2014 నాటి పరిస్థితులు... 2024 నాటి పరిస్థితులు రాజకీయంగా వేరుగా ఉన్నాయి. నాడు మోదీకి చంద్రబాబు అవసరం లేదు. నేడు మాత్రం మోదీకి చంద్రబాబు మద్దతు ఖచ్చితంగా ఉండాలి. అందుకే నాడు అమరావతి నిర్మాణానికి పెద్దగా నిధులు కానీ, ప్రకటనలు కానీ చేయకుండా వెళ్లిపోయారని అంటున్నారు. అయితే ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పదిహేను వేల కోట్ల రూపాయల రుణాన్ని అప్పుగా ఇవ్వడానికి కేంద్ర అనుమతి ఇచ్చింది. వరల్డ్ బ్యాంకు, ఆసియన్ డెవలెప్ మెంట్ బ్యాంకు నుంచి కలిపి పదిహేను వేల రూపాయలు, హడ్కో నుంచి మరో పదకొండు వేల కోట్ల రూపాయల రుణాలను తీసుకుని అమరావతి తొలి దశ పనులను వచ్చే నెల 2వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నారు.నిర్మాణ పనులకు సంబంధించి టెండర్లు ఖరారయ్యాయి. మోదీ శంకుస్థాపన తర్వాత పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, మూడేళ్లలో పనులు పూర్తి చేసి అమరావతికి రూపు రేఖలు తీసుకు రావాలన్నలక్ష్యంతో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. ఈ సమయంలో రాష్ట్రానికి వస్తున్న నరేంద్ర మోదీ ఖచ్చితంగా మంచి సానుకూల ప్రకటన చేస్తారని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ సంస్థల ఏర్పాటుకు ఇప్పటికే అమరావతిలో భూములు కేటాయించారు. వాటి ఏర్పాటు కూడా సత్వరం పూర్తయ్యేలా ప్రధాని ప్రకటన ఉండే అవకాశముంటుందని చెబుతున్నారు. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత ఆర్థిక సాయాన్ని కూడా అందించే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేకపోతున్నారు... ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్ ఖరారయింది. మే2న సాయంత్రం నాలుగు గంటలకు అమరావతి పునర్మిర్మాణ పనులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. పదిహేను నిమిషాల పాటు రోడ్ షో ఉంటుంది. తర్వాత బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. ఇందుకోసం సచివాలయం వెనక భారీ వేదికను సిద్ధం చేశారు. మూడు గంటలకు గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు హెలికాప్ట్ లో అమరావతికి చేరుకుంటారు. అనంతరం 1.1 కిలోమీటర్ల మేర రోడ్ షో నిర్వహిస్తారు. తర్వాత అమరావతి పెవిలియన్ ను



సందర్శించి సాయంత్రం ఐదు గంటల వరకూ సభలో ప్రసంగించి తిరిగి ఢిల్లీకి బయలుదేరిసుమారు 5 లక్షల మంది ప్రజలు ప్రధాని సభకు వస్తారని అంచనా వేస్తున్నారు. దానికి తగినట్లుగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు మంత్రి నారాయణ. ఇ 11,ఇ13,ఇ 15 రోడ్లతో పాటు సీడ్ యాక్సిస్ రోడ్డు నుంచి రాకపోకలు జరుగుతాయి. ఇప్పటికే పోలీస్ శాఖ రోడ్లు పరిశీలించి గుంతలు పూడ్చాలని సూచించింది.. ప్రధాని సభకు వచ్చే వాహనాల కోసం మొత్తం 11 పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటుచేస్తున్నారు.మొత్తం 8 రోడ్ల ద్వారా సభా వేదిక వద్దకు చేరుకోవచ్చుమంగళగిరి నుంచి రెండు రోడ్లు. తాడేపల్లి నుంచి ఒకటి,వెస్ట్ బైపాస్ నుంచి ఒకటి, ప్రకాశం బ్యారేజి నుంచి రెండు, తాడికొండ నుంచి ఒకటి, హరిశ్చంద్రాపురం నుంచి ఒక రోడ్డు ద్వారా సభా వేదిక వద్దకు చేరుకోవచ్చు. వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ జామ్ కు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని పోలీస్ శాఖ తెలిపింది. పోలీస్ శాఖ సూచనల మేరకు రెండు రోజుల్లోగా రోడ్లన్ని సరిచేయాలని సీఆర్డీఏ అధికారులకు ఆదేశించినట్లు మంత్రి నారాయణ చెప్పారు. ఈ స్వల్ప మార్పులు మినహా ప్రధాని మోదీ అమరావతి పర్యటన లో ఎలాంటి చేంజెస్ ఉండవని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# పరిశ్రమలే లక్ష్యం..ఉద్యోగాలే ధ్యేయం

## మీట్ విత్ స్టేక్ హోల్డర్స్ కార్యక్రమం లో ఎంపి చిన్ని

విజయవాడ,విజయవాడ లో రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో డిఫెన్స్, ఏరోస్పేస్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ పాలసీ, క్లస్టర్ల రూపకల్ప కోసం మీట్ విత్ స్టేక్ హోల్డర్స్ కార్యక్రమం జరిగింది. ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఈ సెమినార్ లో ప్రసంగించారు. తరువాత మీడియాతో మాట్లటాడుతూ ఏపీ లో రాష్ట్ర ప్రజలు ఎన్నాళ్ళగానో కల కంటున్న కల సాకారం కాబోతుందని అన్నారు.డి. ఆర్. డి. వొ మాజీ చైర్మన్ సతీష్ ఆధ్వర్యంలో డిఫెన్స్ పాలసీ పై సెమినార్ జరుగుతుంది. డిఫెన్స్, ఏరోస్పేస్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ పాలసీ, క్లస్టర్ల రూపకల్ప కోసం పాలసీ అధ్యయనం చేయటం జరుగుతుంది. త్వరలో ఒక పాలసీ తయారు చేసి తెలియజేస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం లో పరిశ్రమలు లక్ష్యంగా ఉద్యోగాలే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాం. రాష్ట్రంలో డిఫెన్స్ పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా పాలసీ తయారు చేస్తున్నాం. దేశం మొత్తం మీద డిఫెన్స్ పరిశ్రమలు ఆంధ్రాలో ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. మన రాష్ట్రంలో వనరులు బావున్నాయి...రోడ్, రైల్వే, జల రవాణా అనుకూలంగా ఉంది. దేశం మొత్తం.మీద 17 డిఫెన్స్ కంపెనీలు ఉంటే 7 కంపెనీల ప్రతినిధులు సెమినార్ కి హాజరయ్యారు. హైదారాబాద్, విజయవాడ ఇతర ప్రాంతాల నుంచి పారిశ్రామిక వేత్తలు వచ్చారు. రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ డిఫెన్స్ పరిశ్రమలకు హబ్ గా తయారు కానుందని అన్నారు.

# రాయలసీమలో మారుతున్న రాజకీయ పరిస్థితులు

తిరుపతి, ఏప్రిల్ 28, ఆంధప్రదేశ్ లో వైసీపీ మళ్లీ పుంజుకుంటున్నట్లు కనిపిస్తుంది. గత ఎన్నికల్లో కోల్పోయిన స్థానాలను తిరిగి నిలబెట్టుకునే దిశగా ఫ్యాన్ పార్టీ అడుగులు వేస్తుంది. అయితే అన్ని ప్రాంతాల్లో కాదు. ప్రస్తుతం రాయలసీమలో మాత్రం వైసీపీ బలం క్రమంగా పెరుగుతున్నట్లు అనేక విశ్లేషణలు వెలువడుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఏడాదిలోనే రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో సీన్ ఛేంజ్ అయినట్లు కనిపిస్తుంది. ఇందుకు అనేక కారణాలున్నాయి. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుపర్చకపోవడంతో పాటు ఆధిపత్య పోరు రాయలసీమలో నేతల మధ్య ఎక్కువగా కనిపిస్తుంది. అదే కూటమి పార్టీ విజయానికి ఇబ్బందికరంగా మారుతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. గత ఎన్నికల్లో... రాయలసీమలో నాలుగు జిల్లాలున్నాయి. చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 52 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇందులో నాలుగు జిల్లాల్లో కేవలం ఏడు చోట్ల మాత్రమే గత ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించింది. జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లా అయిన కడపలోనూ కేవలం మూడు స్థానాల్లోనే గెలిచింది. అనంతపురం జిల్లాలో పథ్నాలుగు నియోజకవర్గాలుంటే ఒక్క స్థానంలోనూ గెలవలేదు. కర్నూలు జిల్లాలో పన్నెండు స్థానాల్లో ఉంటే వైసీపీ రెండు స్థానాల్లోనే విజయం సాధించింది. చిత్తూరు జిల్లాలో పథ్నాలుగు స్థానాలుంటే కేవలం వైసీపీ రెండు స్థానాలకే పరిమితమయింది. మిగిలిన పన్నెండు స్థానాలను కూటమి గెలుచుకుంది. కూటమి పార్టీలు గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ, జనసేన, బీజేపీ కలసి పోటీ చేయడంతో పాటు అందరూ కలసి సమన్వయంతో పనిచేయడం కూడా గత ఎన్నికల్లో గెలుపునకు కారణంగా చెబుతున్నారు. అయితే మంత్రి పదవుల దగ్గర నుంచి నామినేటెడ్ పోస్టుల వరకూ కూటమి నేతల్లో అసంతృప్తి పెరిగిందంటున్నారు. అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నప్పటికీ నేతల మధ్య కీచులాటలు ప్రతి నియోజకవర్గంలో కనిపిస్తున్నాయి. మూడు పార్టీల నేతలకు నియోజకవర్గాల్లో పొసగడం లేదు.

# ఉగ్రదాడిపై "మానవత" ఆగ్రహం

## - పర్యాటకుల మృతికి ఘన నివాళి

## - మతోన్మాద పాక్ ముష్కరులు మూల్యం చెల్లించక తప్పదు

తిరుపతి,ఏప్రిల్ 28:కాశ్మీర్ లోని పహల్గాంలో మతోన్మాద పాక్ ఉగ్రవాదులు పర్యాటకులపై విచక్షణారహితంగా దాడి చేసి కాల్చి చంపిన పాక్ ముష్కరులు మూల్యం చెల్లించక తప్పదని తిరుపతి మానవత శాఖ తీవ్రంగా హెచ్చరించి, ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివారం ఉదయం తిరుపతిలోని రుద్రరాజు సంపూర్ణమ్మ గార్డెన్స్ లో జరిగిన సమావేశంలో మానవతా సభ్యులు ముష్కరుల దాడిలో మృతి చెందిన హిందూ బంధువులకు మౌనం పాటించి, ఘన నివాళి అర్పించారు. కాశ్మీర్ ఘటనను మతోన్మాద దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. ఓంకారంతో పుష్పాంజలి ఘటించి భారత్ మాతాకీ జై, వందేమాతరం, జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. పాక్ ఉగ్రవాద ముష్కరులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హిందూ దేశంలో పాక ఉగ్రవాదులను ఏరి పారేయాలి అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భగవంతుని ప్రార్థించారు. అనంతరం మానవతా నెలవారి సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణ పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మానవతా సెంట్రల్ కమిటీ డైరెక్టర్ ఎన్వి కృష్ణారెడ్డి, చైర్మన్ భార్గవ, కో చైర్మన్ రాళ్లపల్లి మాధవ నాయుడు, అధ్యక్షులు ఎన్వి రమణ, కార్యదర్శి సుకుమార్ రాజు, కోశాధికారి భాస్కర్ రెడ్డి, కమిటీ సభ్యులు వేణుగోపాల్, పద్మనాభం, భాగ్యలక్ష్మి, చంద్రశేఖర్ రెడ్డి, సిరిగిరి శంకర్ రాజు, గురు ప్రసాద్, రిటైర్డ్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, సాయి కృష్ణమరాజు, సుందర కుమార్ రాజు, కోనేటి రవి రాజు,బాలాజీ నాయుడు, మాధవ రాజు, నరసింహులు, మార్కండేయ రెడ్డి, రామస్వామి, సాయి రెడ్డి, నిరంజన్ నాయుడు, లోక్ సింగ్, షణ్ముగం, రమణయ్య, సుధాకర్ బాబు, నీరజ,భార్గవి, నవీన్, ప్రవీణ్, లోకేష్, సుధాకర్ అధిక సంఖ్యలో మానవతామూర్తులు పాల్గొన్నారు.

# వేసవిలో చెరకు రసం తాగుతున్నారా? ఒక్కసారి ఇవి తెలుసుకోండి మీకే మంచిది!



వేసవి వచ్చిందంటే చాలు, ఎండవేడిమి, ఉక్కపోతలతో శరీరం డీహైడ్రేషన్ బారిన పడే ప్రమాదం ఉంటుంది. ఈ సమయంలో శరీరాన్ని చల్లబరచడానికి, కోల్పోయిన శక్తిని తిరిగి పొందడానికి అనేక రకాల పానీయాలను ఆశ్రయిస్తాం. వాటిలో అత్యంత సహజమైన, రుచికరమైన, సులభంగా లభించే పానీయం ఏదైనా ఉందా అంటే అది నిస్సందేహంగా చెరకు రసం. ఐస్ ముక్కలు, నిమ్మరసం, కొద్దిగా అల్లం కలిపిన చల్లని చెరకు రసం గొంతులోకి వెళ్తే ఆ వేసవి తాపం ఇట్టే మాయమైపోతుంది. కేవలం రుచి కోసమే కాదు, చెరకు రసం తాగడం వల్ల మన శరీరానికి ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలున్నాయి. వేసవిలో చెరకు రసం తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు: తక్షణ శక్తి వనరు : చెరకు రసంలో సహజమైన చక్కెరలు (సుక్రోజ్) పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోకి చేరిన వెంటనే శక్తిగా మారతాయి. ఎండలో తిరిగి అలసిపోయినప్పుడు ఒక గ్లాసు చెరకు రసం తాగితే నిమిషాల్లోనే పునరుత్తేజం పొందుతారు. వేసవిలో చెమట ద్వారా శరీరం నీటితో పాటు ముఖ్యమైన ఎలక్ట్రోలైట్లను కోల్పోతుంది. చెరకు రసంలో పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం వంటి ఎలక్ట్రోలైట్లు ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన ద్రవాలను తిరిగి అందించి, డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడతాయి. "రోజూ ఒక యాపిల్ తింటే డాక్టర్ అవసరమే రాదు.. కారణాలు ఇవే!" కాలేయానికి మంచిది : ఆయుర్వేదంలో చెరకు రసాన్ని కాలేయ సంబంధిత సమస్యలకు ఒక ఔషధంగా పరిగణిస్తారు. ముఖ్యంగా పచ్చ కామెర్లు వచ్చినప్పుడు శరీరం త్వరగా కోలుకోవడానికి చెరకు రసం చాలా ఉపయోగపడుతుంది. ఇది కాలేయ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. చెరకు రసం సహజమైన మూత్రవిసర్జనకారి ఇది మూత్రపిండాలు సజావుగా పనిచేయడానికి సహాయపడుతుంది .మూత్రనాళ ఇన్ఫెక్షన్లను నివారించడంలో దోహదపడుతుంది. శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపడంలో ఇది సహాయపడుతుంది. : చెరకు రసంలో ఉండే ఫైబర్ మరియు కొన్ని ఇతర పదార్థాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడతాయి. మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో ఇది కొంతవరకు ఉపశమనం కలిగిస్తుంది. చెరకు రసంలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు (ముఖ్యంగా ః కాంప్లెక్స్), ఖనిజాలు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేసి, అంటువ్యాధుల నుండి శరీరాన్ని కాపాడతాయి. దీని సహజమైన చల్లదనం వేసవి వేడిని తగ్గించి, శరీరాన్ని కూల్ చేస్తుంది. ఇది శరీరం యొక్క అంతర్గత ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది. చెరకు రసంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు కొన్ని గ్లైకోలిక్ యాసిడ్ మూలాలు చర్మ సమస్యలను తగ్గించి, చర్మం కాంతివంతంగా, మృదువుగా మారడానికి సహాయప డతాయి. ఎవరు చెరకు రసానికి దూరంగా ఉండాలి? చెరకు రసం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నప్పటికీ, కొన్ని ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు దీనిని తీసుకోకపోవడం లేదా చాలా మితంగా తీసుకోవడం మంచిది. ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు దూరంగా ఉంటే మంచింది. చెరకు రసంలో సహజ చక్కెర (సుక్రోజ్) శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను వేగంగా, అనూహ్యంగా పెంచుతుంది. మధుమేహ వ్యాధితో బాధపడేవారు చెరకు రసానికి పూర్తిగా దూరంగా ఉండటం అత్యంత ముఖ్యం. బరువు తగ్గాలనుకునేవారు కూడా దీనిని తక్కువ తీసుకోవడం మంచిది. చెరకు రసంలో కేలరీలు అధికంగా ఉంటాయి. మితంగా తీసుకుంటే పర్వాలేదు కానీ, బరువు తగ్గాలనుకునేవారు దీనిని ఎక్కువగా తాగితే వారి లక్ష్యం నెరవేరక పోవచ్చు. అంతే కాకుండా చాలామందికి చెరకు రసం జీర్ణక్రియకు సహాయపడినప్పటికీ, కొందరిలో కొన్ని ప్రత్యేకమైన జీర్ణ సమస్యలున్నప్పుడు దీనిని తాగితే అసౌకర్యంగా అనిపించవచ్చు. అయితే ఇది అరుదు. చెరకు రసం ఎప్పుడూ పరిశుభ్రమైన వాతావరణంలో తాజాగా తీసినదాన్నే తాగాలి. సరిగ్గా శుభ్రం చేయని యంత్రాల ద్వారా తీసిన రసం లేదా ఎక్కువసేపు నిల్వ ఉంచిన రసం తాగడం వల్ల కడుపునొప్పి, ఇతర అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. వదిలిపెట్టొద్దు!" వేసవిలో చెరకు రసం అనేది కేవలం దాహార్తిని తీర్చే పానీయమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే పోషకాల గని. అయితే, పైన చెప్పిన ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు జాగ్రత్త వహించడం తప్పనిసరి. సరైన జాగ్రత్తలతో, మితంగా చెరకు రసం తాగడం వల్ల వేసవి వేడిని తట్టుకోవడమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు.

# వంకాయ, పాలు కలిపి తీసుకుంటున్నారా? అయితే ఇవి తెలుసుకోండి.. లేకపోతే మీకే డేంజర్.!

మన భారతీయ వంటకాల్లో వంకాయది ప్రత్యేక స్థానం. గుత్తి వంకాయ కూర నుండి వంకాయ బజ్జీల వరకు ఎన్నో రకాల రుచికరమైన వంటకాలను దీనితో తయారు చేసుకుంటాం. అలాగే, పాలు సంపూర్ణ ఆహారంగా పరిగణింపబడతాయి, కాల్షియం , ఇతర పోషకాలకు మంచి మూలం. ఈ రెండూ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసేవే అయినా, కొన్ని ఆహార పదార్థాలను కలిపి తీసుకోకూడదని ఆయుర్వేదం చెబుతోంది. అలాంటి వాటిలో వంకాయ, పాలు కలయిక ఒకటి. వంకాయ, పాలను కలిపి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి హానికరం కావచ్చని, కొన్ని రకాల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆయుర్వేద నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనినే ఆయుర్వేద పరిభాషలో 'విరుద్ధాహారం' అంటారు. అంటే, ఒకటికొకటి సరిపడని ఆహార పదార్థాల కలయిక అన్నమాట. మరి వంకాయ, పాలు కలిపి తీసుకుంటే ఎలాంటి సమస్యలు రావచ్చు? వివరంగా తెలుసుకుందాం' ఆయుర్వేద దృక్కోణం: ఆయుర్వేదం ప్రకారం, ప్రతి ఆహార పదార్థానికి దాని స్వంత గుణం (వేడి లేదా చల్లదనం), రుచి (తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు), జీర్ణమయ్యే విధానం ఉంటాయి. వంకాయ వేడి చేసే గుణాన్ని (ఉష్ణ వీర్యం) కలిగి ఉంటుంది. పాలు సహజంగా చల్లని గుణాన్ని (శీతల వీర్యం) కలిగి ఉంటాయి, కానీ జీర్ణమైన తర్వాత వాటి ప్రభావం (విపాకం) కొందరిలో వేడిని పెంచవచ్చు లేదా జీర్ణక్రియపై భిన్నమైన ప్రభావాన్ని చూపవచ్చు. ఇలా భిన్నమైన గుణాలు, జీర్ణక్రియ ప్రక్రియలు కలిగిన ఆహారాలను కలిపి తీసుకున్నప్పుడు, అది మన జీర్ణవ్యవస్థపై అదనపు భారాన్ని మోపుతుంది. జీర్ణక్రియ సరిగా జరగక 'ఆమం' (జీర్ణం కాని ఆహార వ్యర్థాలు, టాక్సిన్స్) ఏర్పడే అవకాశం పెరుగుతుంది. ఈ ఆమం శరీరంలో అనేక సమస్యలకు మూలకారణం అవుతుందని ఆయుర్వేదం వివరిస్తుంది. వంకాయ, పాలు కలయిక వల్ల వచ్చే సంభావ్య ఆరోగ్య సమస్యలు: అజీర్తి సమస్యలు: ఇది అత్యంత సాధారణంగా కనిపించే సమస్య. కడుపు ఉబ్బరం, గ్యాస్, తేన్పులు, కడుపులో అసౌకర్యం, కొన్నిసార్లు కడుపు నొప్పి వంటివి రావచ్చు. భిన్నమైన జీర్ణక్రియ ప్రక్రియల వల్ల ఆహారం సరిగా జీర్ణం కాకపోవడమే దీనికి కారణం. చర్మ సమస్యలు: విరుద్ధాహారం వల్ల ఏర్పడిన ఆమం (టాక్సిన్స్) రక్తంలో కలిసి చర్మానికి చేరినప్పుడు దురద, దద్దుర్లు, ఎగ్జిమా (తామర), మొటిమలు వంటి చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని నమ్ముతారు. వంకాయ, పాల కలయిక కొందరిలో ఇలాంటి చర్మ ప్రతిచర్యలను ప్రేరేపించవచ్చు. అలెర్జీలు: కొందరికి వంకాయ పడకపోవచ్చు (నైట్ షేడ్ వెజిటబుల్స్ పడని వారు ఉంటారు), మరికొందరికి పాలు (లాక్టోస్ ఇంటాలరెన్స్ లేదా మిల్క్ ప్రోటీన్ అలెర్జీ) పడకపోవచ్చు. ఈ రెండింటినీ కలిపి తీసుకున్నప్పుడు, అలెర్జీ ప్రతిచర్యలు తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. జీర్ణశక్తి మందగించడం: తరచుగా ఇలాంటి విరుద్ధ ఆహారాలను తీసుకోవడం వల్ల దీర్ఘకాలంలో జీర్ణవ్యవస్థ బలహీనపడి, జీర్ణశక్తి మందగించే అవకాశం ఉంటుంది. ఇది పోషకాల శోషణను కూడా ప్రభావితం చేయవచ్చు. కొందరిలో జలుబు, దగ్గు వంటి శ్వాసకోశ సమస్యలు కూడా ప్రేరేపితం కావచ్చని కొన్ని సంప్రదాయ వాదనలున్నాయి. అయితే ఈ సమస్యలు అందరిలోనూ రావాలని లేదు. ఇది వ్యక్తి యొక్క శరీర తత్వం, జీర్ణశక్తి, ఎంత పరిమాణంలో తీసుకున్నారు, ఎంత తరచుగా తీసుకుంటున్నారు అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. కొన్ని వంటకాల్లో వంకాయతో పాటు పెరుగు లేదా మజ్జిగ వంటివి వాడతారు. పాలతో పోలిస్తే, పులియబెట్టిన పాల ఉత్పత్తులు (పెరుగు వంటివి) జీర్ణక్రియకు కొంచెం సులువుగా ఉండవచ్చు, కానీ వీటి విషయంలో కూడా మితంగా ఉండటం, మీ శరీరం ఎలా స్పందిస్తుందో గమనించడం ముఖ్యం. వంకాయ కూర తిన్న వెంటనే పాలు తాగడం లేదా పాలతో చేసిన స్వీట్లు తినడం వంటివి చేయకపోవడం మంచిది. రెండు ఆహారాల మధ్య కనీసం కొంత సమయం వ్యవధి ఉండేలా చూసుకోవాలి. వంకాయ, పాలు రెండూ పోషక విలువలు కలిగిన ఆహారాలే అయినప్పటికీ, ఆయుర్వేద సూత్రాల ప్రకారం వాటిని కలిపి తీసుకోకపోవడమే శ్రేయస్కరం. ముఖ్యంగా జీర్ణ సమస్యలు, చర్మ సమస్యలు, అలెర్జీలు ఉన్నవారు ఈ కలయికకు దూరంగా ఉండటం ఉత్తమం. మీ ఆరోగ్యం విషయంలో ఎలాంటి సందేహాలున్నా లేదా ఇబ్బందులున్నా వైద్యుడిని లేదా అర్హత కలిగిన ఆయుర్వేద నిపుణుడిని సంప్రదించడం ఎల్లప్పుడూ మంచిది. ఆహారం విషయంలో సరైన అవగాహనతో, చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.





# ప్రతీ దానికి టెన్షన్ పడుతున్నారా? అయితే ఈ జబ్బులు గ్యారెంటీ




టెన్షన్.. ఇప్పుడు చాలామంది జీవితాల్లో దీనిని తగ్గించడం కష్టంగా మారిపోయింది. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, విపరీతమైన పని ఒత్తిడి వెరసి టెన్షన్ అందరి జీవితాల్లోనూ భాగంగా మారింది. ఇక బాగా టెన్షన్ పడితే అనేక రోగాలు వచ్చే అవకాశం ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎంత పని ఒత్తిడి ఉన్నప్పటికీ టెన్షన్ ను తగ్గించుకోవాలని ప్రశాంతంగా బ్రతకడం అలవాటు చేసుకోవాలని చెబుతున్నారు. టెన్షన్ తో హైబీపీ టెన్షన్ తో చేయాల్సిన పనులు సరిగ్గా చేయకపోగా, అనవసరమైన రిస్కులు పడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. బాగా టెన్షన్ పడితే హైబీపీ వచ్చే ప్రమాదం ఉంటుందని చెబుతున్నారు. హైబీపీ మన శరీరంలోని ధమనుల గోడల పైన ఒత్తిడిని పెంచి మనకు గుండెపోటు, మరియు మూత్రపిండాల వ్యాధులు రావడానికి కారణమవుతుందని అందుకే టెన్షన్ ను తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. కారణాలు ఇవే!" టెన్షన్ తో గుండెజబ్బులు, మధుమేహం టెన్షన్ ఎక్కువగా ఉన్నవారిలో గుండె పనితీరు దెబ్బతింటుంది. ఇది గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని మరింత పెంచుతుంది. బాగా టెన్షన్ పడే వారిలో డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. విపరీతమైన ఒత్తిడి ఇన్సులిన్ ఉత్పత్తిని తగ్గించి, రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను ఒక్కసారిగా పెంచుతుంది. దీనివల్ల మధుమేహం బారిన పడే అవకాశం ఉంది. టెన్షన్ తో జీర్ణ సమస్యలు, నిద్రలేమి టెన్షన్ జీర్ణ వ్యవస్థను దెబ్బతీస్తుంది. దీంతో అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. విపరీతమైన టెన్షన్ తలనొప్పికి కూడా కారణమవుతుంది. టెన్షన్ కారణంగా నిద్ర స్థాయి కూడా తగ్గుతుంది. నిద్రలేమి సమస్య పెరుగుతుంది. ఫలితంగా శారీరక, మానసిక ఆరోగ్యం పైన ప్రతికూల ప్రభావం పడుతుంది. ' టెన్షన్ తో మానసిక, శారీరక సమస్యలు ఇక ఎక్కువ కాలం పాటు టెన్షన్ పడుతూ ఉండడం ఒక రకమైన ఆందోళనకు, డిప్రెషన్ కు కారణమవుతుంది. మానసిక రుగ్మతలకు కారణంగా మారుతుంది. ఎన్నో అనర్థాలు కలిగించే టెన్షన్ ను పక్కన పెట్టి ప్రశాంతంగా జీవించడం ఉత్తమం. ప్రశాంతంగా ఉన్న వారికి ఎటువంటి రోగాలు వచ్చే అవకాశం లేదు. అందుకే టెన్షన్ తగ్గించుకోవటానికి యోగా, మెడిటేషన్ వంటివి చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

# ఉలవల వలన కలిగే ప్రయోజనాలతో మీ ఆరోగ్యం రేసుగుర్రం

ఉలవలు.. మనకు ఎన్నో పోషకాలను ఇచ్చే, మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేసే గింజ ధాన్యాలలో ఉలవలు ఒకటి. ఉలవలలో ఉండే ప్రయోజనాలు మరే ఆహార పదార్థాలలోను ఉండవు అంటే నమ్మి తీరాల్సిందే. అయితే ఉలవలు మనకు ఇచ్చే ఆరోగ్య ప్రయోజనాలను చూడండి. ఉలవలతో ఆరోగ్యం ఉలవలు రుచికే కాదు ఆరోగ్యానికి చాలా మంచిది. ఉలవల్లో ఫైబర్, ప్రోటీన్ ఎక్కువగా ఉంటాయి. ఉలవల్లో ప్రోటీన్, ఐరన్, కాల్షియం, ఫాస్ఫరస్, పీచుపదార్థం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఉలవల్లో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఊబకాయం సమస్య ఉన్నవారు ఉలవలను ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచిది. తింటే ఊహించని ఆరోగ్య ప్రయోజనాలు " చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది అయితే వీరు ఉలవలను ఎలా ఆహారంలో చేర్చుకోవాలి అంటే ఉలవలను ఉడకబెట్టిన నీటిని చారుగా కాచి, ఉలవచారుని తీసుకుంటే చాలా మంచిది. ఇది చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది. దీంతో క్రమ క్రమంగా ఊబకాయానికి చెక్ పెట్టవచ్చు. లావుగా ఉన్నవాళ్ళు బ్రేక్ ఫాస్ట్ లో ఉలవ పచ్చడి చేసుకొనే తింటే సన్నబడిపోతారు. ఉలవ పచ్చడి తినే వారు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే మరింత రిజల్ట్ కనిపిస్తుంది. రక్త హీనతకు ఉలవలు బెస్ట్ క్రమం తప్పకుండా పీరియడ్స్ రాని మహిళలలు ఎనిమిది గంటలు నానబెట్టిన ఉలవలు తినడం వలన ఆ సమస్యకు చెక్ పెట్టవచ్చు. ఉలవలు తీసుకునే సమయాల్లో మంచి నీరు ఎక్కువగా తాగాలి. రక్తహీనతతో బాధపడేవారు తొందరగా అలసటకు గురవుతారు. ఎప్పుడు నీరసంగా ఉంటారు మామూలు ఆహారంతో సరైన పోషకాలు అందక ఎప్పుడూ బలహీనంగా కనబడుతుంటారు. వారిలో చూపు మందగిస్తుంది ,జ్ఞాపక శక్తి కోల్పోతారు. ఇలాంటివారికి మంచి ఆహారం ఉలవలు అని చెప్పొచ్చు. "బొడ్డులో నూనె వేసుకుంటే జరిగే అద్భుతాలు అన్నీ ఇన్నీ కావు!" ఈ సమస్యలకు ఉలవలతో చెక్ ఉలవలు మన శరీరానికి కావాల్సిన శక్తిని ఇస్తాయి. ఉలవలు రక్త నాళాలలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ని కరిగించడంలో సహాయపడతాయి. ఉలవలు జీర్ణ శక్తిని మెరుగుపరుస్తాయి. ఆకలిని పెంచుతాయి. ఉలవలు కఫాన్ని తగ్గిస్తాయి. చర్మ సమస్యల నివారణలో, కీళ్ళ నొప్పుల నివారణలో బాగా పని చేస్తాయి.



# ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా?

ఖర్జూరం.. తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర స్థాయిల పెంపు: ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్‌లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఒశ్రీబనీ ఖీవజీట "వేసవిలో దొరికే పుచ్చకాయలు...తింటే ఊహించని ఆరోగ్య ప్రయోజనాలు " ఊబకాయంతో బాధపడుతున్నవారు: ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి.



# సినిమా



## 'కేజీఎఫ్ -3' లో ఛాన్స్ అడిగిన బ్యూటీ!



'కేజీఎఫ్' ఫ్రాంచైజీ పాన్ ఇండియాలో ఎలాంటి సంచలనాలు నమోదు చేసిందో తెలిసిందే. రెండు భాగాలు భారీ విజయం సాధించి కన్నడ ఇండస్ట్రీ పేరు పాన్ ఇండియాలో మారు మ్రోగించింది. దీంతో యశ్ పాన్ ఇండియా స్టార్ గా మారిపోయాడు. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇండియాలో బిజీ డైరెక్టర్ అయిపోయారు. కానీ ఇదే సినిమాలో హీరోయిన్ గా నటించిన కన్నడ బ్యూటీ శ్రీనిధి శెట్టి మాత్రం ఆ రేంజ్ లో వెలగలేకపోయింది. 'కేజీఎఫ్' తర్వాత మరో ఛాన్స్ అందుకోవడానికి నాలుగేళ్లు పటింది. విక్రమ్ హీరోగా నటించిన 'కోబ్రా'లో నటించింది. అక్కడ నుంచి టాలీవుడ్ కి ప్రమోట్ అవ్వడానికి మరో మూడేళ్లు సమయం పట్టింది. ప్రస్తుతం నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన 'హిట్ ది థర్డ్ కేసు'లో నటిస్తోంది. 'తెలుసు కదా' అనే మరో చిత్రం లోనూ ఛాన్స్ అందుకుంది. ముందుగా 'తెలుసు కదా'లోనే ఛాన్స్ అందుకుంది. ఆ తర్వాతే 'హిట్' లో అవకాశం వచ్చింది. ఇవన్నీ పక్కనబెడితే 'కేజీఎఫ్ 3' కూడా ప్రకటించిన సంగతి తెలిసిందే. అది ఎప్పుడు ప్రారంభమ వుతుంది? అన్నది తెలియదుకానీ అందులో హీరో యశ్ మాత్రం యధావిధిగా కొనసాగుతాడు. పాత పాత్రలతో పాటు కొన్ని కొత్త పాత్రలు యాడ్ అవుతాయి. ఈ చిత్రాన్ని ప్రశాంత్ నీల్ మరింత ప్రతిష్టా త్మకంగాను తెరకె క్కిస్తాడు. మరి హీరోయిన్ సంగతేంటి? రెండు భాగాల్లోనూ నటించిందని శ్రీనిధిని తప్పించి కొత్త భామను తీసుకుం టారా? అన్న సందేహం రావడం సహజమే. ఇదే డౌట్ శ్రీనిధికు వచ్చింది. అందుకే ప్రశాంత్ నీల్ ని కలిసిన సమయంలో ఈ విషయం గురించి అడుగుతూనే ఉందిట. ఆ మధ్య ముంబైలో ఓ సినిమా షూట్ సందర్భంగా యశ్ ని కలిసినప్పుడు కూడా ఈ విషయం గురించి సరదాగా అడిగిందిట. కేజీఎఫ్ 2లో నా పాత్రని చంపేసారు. కేజీఎఫ్ 3 ప్లాన్ ఏంటి? అని అడిగా. మరి ఉన్నానా? లేనా? అన్నది అప్పుడే క్లారిటీ రాదు. అందుకు చాలా సమయం పడుతుందని తెలిపింది.

## అడవిలో రహస్యాల వెతికే బెల్లంకొండ శ్రీనివాస్.. 'కిష్కింధాపురి' ఫస్ట్ లుక్!


టాలీవుడ్ యాక్షన్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ కొత్త ప్రయోగాలకు సిద్ధమయ్యాడు. గతంలో కమర్షియల్ సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ ను ఏర్పరచుకున్న శ్రీనివాస్, ఇప్పుడు ఓ హై బడ్జెట్ థ్రిల్లర్‌లో నటిస్తున్నారు. కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని సాహు గారపాటి, కౌశిక్ పెగళ్లపాటి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటివరకు పోస్టర్ అప్‌డేట్‌తో ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచిన ఈ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్‌తో ఇప్పుడు మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజాగా ఈ సినిమాకు 'కిష్కింధాపురి' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్ లుక్‌ని చూస్తేనే సినిమాలో ఓ మిస్టరీ, అడవిలోని ప్రాచీన రహస్యాల నేపథ్యంలో కథ నడుస్తుందని తెలుస్తోంది. అడవి నడుమ నైట్ టైంలో ల్యాంప్ పట్టుకొని ఏదో వెతుకుతున్న బెల్లంకొండ శ్రీనివాస్, అతని వెనక అనుపమ పరమేశ్వరన్ కూడా లైటర్ చేత పట్టుకుని ముందుకు సాగడం.. ఫస్ట్ లుక్ లో కనిపించింది. ఈ గెటప్, వాతావరణం సినిమా



థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌పై బలమైన హింట్ ఇచ్చింది. బెల్లంకొండ శ్రీనివాస్ స్టైలిష్ అవతారంతో కనిపిస్తూ, తన క్యారెక్టర్‌లోని ఇంటెన్స్‌ను కళ్లతోనే చూపించే ప్రయత్నం చేశాడు. అడవి బ్యాక్‌డ్రాప్, ఆ పురాతన ప్యాలెస్ వాతావరణం ఈ కథలో ఎన్నో మిస్టరీలు దాగి ఉన్నాయనే ఫీలింగ్‌ను కలిగిస్తోంది. ఒకవైపు అడవి చీకటి, మరోవైపు వీరిద్దరూ ధైర్యంగా ముందుకు సాగడం.. ఏదో అద్వితీయమైన రహస్యాన్ని అన్వేషిస్తున్నట్లుగా ఫీలవుతోంది. ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్ కోసం మేకర్స్ చాలా హై టెక్నికల్ స్టాండర్డ్స్‌ను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. బెల్లంకొండ శ్రీనివాస్ కెరీర్‌లో మరో స్పెషల్ సినిమా అవుతుందని టాక్. ఇప్పటికే వచ్చిన పోస్టర్‌కి మంచి స్పందన రావడంతో, ఇప్పుడు మొదటి గ్లింప్స్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఏప్రిల్ 29న ఫస్ట్ గ్లింప్స్ విడుదల కానుంది. ఈ గ్లింప్స్ ద్వారా కథలో ఇంకెన్ని ట్విస్ట్‌లు ఉన్నాయో బయటపడనుండటంతో ఫ్యాన్స్‌లో ఆతృత పెరిగింది. ప్రస్తుతం టాలీవుడ్‌లో మిస్టరీ థ్రిల్లర్స్‌కు మంచి మార్కెట్ ఉంది. అలా చూస్తే, 'కిష్కింధాపురి' కూడా ఆ కేటగిరీలో కొత్త హైప్‌ను క్రియేట్ చేసే అవకాశం కనిపిస్తోంది. అడవిలోని ఓ రహస్య ప్రదేశాన్ని వెతుకుతూ జరగబోయే ఈ యాక్షన్ థ్రిల్లర్ ఎలా ఉండబోతుందో తెలియాలంటే.. మే నెలలో రాబోయే అప్‌డేట్స్ కోసం వేచి చూడాల్సిందే.

## సూపర్ స్టార్‌కి మరో హిట్

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ఈ ఏడాది మరో విజయాన్ని 'తుడరుమ్'తో దక్కించుకున్నాడు. సింపుల్ అండ్ స్వీట్ కథ, కథనంతో తరుణ్ మూర్తి ఈ సినిమాను రూపొందించిన తీరు విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. ఎల్ 2 వంటి సూపర్ హిట్ తర్వాత మోహన్ లాల్ నుంచి సినిమా అనగానే అదే స్థాయి భారీ యాక్షన్ సినిమాను అంతా ఊహించారు. అనూహ్యంగా మోహన్ లాల్ నుంచి డీసెంట్ ఫ్యామిలీ స్టోరీ సినిమా వచ్చింది. తన ఫ్యామిలీ పట్ల బాధ్యత, తన కారుపై ఉండే మక్కువతో షణ్ముగం అలియాస్ బెంజ్ ఏం చేస్తాడు అనేది సినిమా కథ. సింపుల్ కథ అయినా కూడా మేకింగ్‌తో హృదయాలను కట్టి పడేశారు అంటూ ప్రేక్షకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 'తుడరుమ్' సినిమాకు పాజిటివ్ రివ్యూలు వచ్చాయి. ఈ మధ్య కాలంలో మలయాళ ఇండస్ట్రీ మార్క్ దాటి మోహన్ లాల్ సినిమాలు చేస్తున్నాడంటూ వస్తున్న విమర్శలకు ఆయన ఈ సినిమాతో సమాధానం చెప్పారు. దృశ్యం స్థాయిలో హిట్ కాకున్నా ఆ తరహా ఫ్యామిలీ ఓరియంటెడ్ కథను ఈ సినిమాతో మోహన్ లాల్ మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చాడు. సినిమాకు విడుదలకు ముందు పెద్దగా హడావిడి చేయలేదు. పెద్దగా ప్రమోషన్ చేయలేదు. కానీ విడుదల తర్వాత మాత్రం సినిమాకు భారీ ఎత్తున పబ్లిసిటీ మౌత్ టాక్‌తోనే దక్కింది. సూపర్ స్టార్ మూవీ అన్నట్లుగా కాకుండా ఒక చక్కని ఫ్యామిలీ ఓరియంటెడ్ సినిమా అన్నట్లుగా ఈ సినిమా ఉందంటూ ప్రేక్షకులతో పాటు రివ్యూవర్స్ అంటున్నారు.. మోహన్‌లాల్ తప్ప భారీ స్టార్ కాస్ట్ లేదు, భారీ టెక్నికల్ వ్యాల్యూస్ లేకుండానే ఈ సినిమా చక్కని ఫ్యామిలీ



ఎంటర్‌టైనర్‌గా రూపొందింది. మోహన్ లాల్ పారితోషికం కాకుండా ఈ సినిమా కేవలం రూ.30 కోట్ల లోపు బడ్జెట్‌తో రూపొందినట్లు తెలుస్తోంది. మోహన్ లాల్‌కి జోడీగా సీనియర్ హీరోయిన్ శోభన నటించింది. తక్కువ నిడివితో ఎక్కువ లెంగ్తీ సన్నివేశాలు లేకుండా, బోర్ కొట్టించకుండా స్క్రీన్‌ప్లేను సింపుల్‌గా రూపొందించిన తీరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇలాంటి కథలకు ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి ఎప్పుడూ ఆదరణ లభిస్తుంది. ఆ విషయం మరోసారి ఈ సినిమాతో నిరూపితం అవుతోంది. మోహన్ లాల్ ఆ మధ్య కాలంలో వరుస ఫ్లాప్ సినిమాలతో అభిమానులను నిరాశ పరుస్తూ వచ్చాడు. 2025 ఆరంభంలోనే ఎల్ 2 సినిమాతో సూపర్ హిట్‌ను దక్కించుకున్నాడు. ఆ సినిమా వరల్డ్ బాక్సాఫీస్ వద్ద దాదాపుగా రూ.300 కోట్ల వసూళ్లు సాధించినట్లు సమాచారం. మోహన్ లాల్ ఇదే ఏడాది తుడరుమ్ సినిమాతో మరోసారి భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు. సినిమాకు మొదటి రోజు డీసెంట్ ఓపెనింగ్ దక్కాయి. ఈ వీకెండ్‌లో భారీగా వసూళ్లు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి. మలయాళ సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా మొదటి రోజు దాదాపుగా రూ.6 కోట్ల వసూళ్లు రాబట్టింది. రెండో రోజు సినిమాకు దాదాపు రూ.9 కోట్ల వసూళ్లు నమోదు అయ్యాయి. మొదటి వారం పూర్తి కాకముందే సినిమాకు బ్రేక్ ఈవెన్ సాధ్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. సినిమాను తెలుగులోనూ విడుదల చేశారు. అయితే తెలుగులో విడుదల గురించి పెద్దగా హడావుడి లేదు. ఇప్పుడు సోషల్ మీడియాలో సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో తెలుగు రాష్ట్రాల్లోనూ మంచి వసూళ్లు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి. మోహన్ లాల్‌కి తెలుగు మార్కెట్‌లో ఉన్న క్రేజ్ నేపథ్యంలో ఈ సినిమా మంచి వసూళ్లు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయి. మోహన్ లాల్ నటించిన పలు సినిమాలు తెలుగులో విడుదల అయ్యి భారీ వసూళ్లు నమోదు చేశాయి.



## చాలా వారాల తర్వాత 'హిట్ 3'తో అక్కడ జోష్..!


నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన 'హిట్ 3' సినిమా విడుదలకు ముస్తాబు అయ్యింది. మే 1న విడుదల కాబోతున్న ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ మొదలు అయింది. యూఎస్‌లో ఈ సినిమా విడుదలకు వారం రోజులు ఉండగానే వి200ఐ ప్రీ సేల్ నమోదు చేసింది. విడుదలకు ఇంకా చాలా సమయం ఉన్న నేపథ్యంలో కచ్చితంగా రిలీజ్‌కి ముందే మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాల్లో నమ్మకం వ్యక్తం అవుతోంది. నాని సినిమాలకు యూఎస్‌లో మంచి ఆధరణ గతంలోనూ లభించింది. సినిమాకు పాజిటివ్ బజ్ క్రియేట్ కావడంతో పాటు, నాని చాలా నమ్మకంగా సినిమాను ప్రమోట్ చేస్తున్న విషయం తెల్సిందే. ఈ కారణాల వల్ల సినిమాకు మంచి వసూళ్లు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ మధ్య కాలంలో విడుదలైన ఏ సినిమాలకు యూఎస్‌లో మిలియన్ డాలర్ల వసూళ్లు నమోదు కాలేదు. సంక్రాంతి సినిమాల తర్వాత వచ్చిన సినిమాలు ఏవీ కూడా ఆశించిన స్థాయిలో ఆడిన సందర్భాలు లేవు. ఇక్కడ పర్వాలేదు అనిపించినా ఓవర్సీస్‌లో తెలుగు సినిమాలు పెద్దగా ఆడలేదు. ఒకప్పుడు నెలకు కనీసం ఒకటి అయినా యూఎస్‌లో మిలియన్ డాలర్లు సాధించిన సినిమా వచ్చేది. కానీ గత కొన్ని వారాల్లో యూఎస్‌లో మిలియన్ డాలర్లను వసూళ్లు సాధించిన సినిమా రాలేదు. ఇలాంటి సమయంలో హిట్ 3 సినిమా విడుదలకు ముందే యూఎస్ బాక్సాఫీస్ వద్ద ప్రీ సేల్ ద్వారా మిలియన్ డాలర్లను వసూళ్లు చేసే పరిస్థితి కనిపిస్తోంది. హిట్ ఫ్రాంచైజీలో వచ్చిన సినిమాలు ఇప్పటికే మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. విశ్వక్ సేన్, అడవి శేష్‌లు నటించిన ఆ సినిమాలకు మంచి స్పందన రావడంతో ఇప్పుడు నాని తో శైలేష్ కొలను హిట్ ఫ్రాంచైజీ మూవీ రూపొందించిన నేపథ్యంలో అంచనాలు భారీగా పెరిగాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా హిట్ 3 సినిమాను దర్శకుడు రూపొందించాడు. ఆకట్టుకునే కథ, కథనంతో మొదటి రెండు పార్ట్‌లతో పోల్చితే హిట్ 3 లో మరో రేంజ్ క్రైమ్ ను చూపించబోతున్నట్లు ట్రైలర్‌ను చూస్తే అనిపిస్తోంది. సినిమా విడుదల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ప్రమోషన్స్ మరింత స్పీడ్‌గా చస్తున్నారు. భారీ ఎత్తున అంచనాలున్న హిట్ 3 ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి రాజమౌళి హాజరు కానున్న నేపథ్యంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది .'కిష్కింధాపురి' ఫస్ట్ లుక్! సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. 'ఎ' సర్టిఫికెట్ వచ్చినప్పటికీ కచ్చితంగా ఈ సినిమా తప్పకుండా మంచి వసూళ్లు సాధిస్తుందనే నమ్మకంను



వ్యక్తం చేస్తున్నారు. హిట్ 3 సినిమాను నాని తన సొంత బ్యానర్‌లో నిర్మించాడు. నాని ఈమధ్య కాలంలో చేసిన సినిమాలతో పోల్చితే హిట్ 3 కి అత్యధిక బడ్జెట్‌ను ఖర్చు చేశారని తెలుస్తోంది. యూఎస్ ప్రీమియర్స్‌కి భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. అత్యధిక స్క్రీన్స్‌లో సినిమాను విడుదల చేయబోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ సినిమాను భారీ ఎత్తున విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. కాస్త పోటీ ఉన్నప్పటికీ పాన్ ఇండియా రేంజ్‌లోనూ సినిమా భారీ వసూళ్లు సాధిస్తుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది.

# మే 15 నుండి 30 వ తేది లోపు పొగాకు కొనుగోలు చేయాలి

**.పొగాకు కంపెనీ లను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**



కర్నూలు(విజయ సారథి):మే 15 నుండి 30 వ తేదీ లోపు పొగాకు కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పొగాకు కంపెనీ లను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పొగాకు కొనుగోలుపై కంపెనీల ప్రతినిధులు, జిల్లా వ్యవసాయాధికారి, ఎ.డి మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జేసీ పొగాకు కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతూ పొగాకు కొనుగోలు ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, అలా కాకుండా మంచి ధర ను ఇవ్వాలని సూచించారు.పూర్తిగా పొగాకు పంటను మే 15 నుండి 30 వ తారీఖు లోపు కొనుగోలు చేయాలని జేసీ పొగాకు కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. సిరి పొగాకు కు సంబంధించి కొనుగోలు కేంద్రాన్ని ఓర్వకల్లు లో ఏర్పాటు చేసి పొగాకు కొనుగోలు చేయాలని జిపిఐ కంపెనీ ని ఆదేశించారు. బీడి పొగాకు , నాటురకం పొగాకు ను కూడా పూర్తిగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని ఐ టి సి, జిపిఐ, విఎస్టి, అలయన్స్, డెక్కన్ టొబాకో,ఎస్ ఎస్,పి టి పి లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు.ఈ విషయం పై పొగాకు కంపెనీ ప్రతినిధులతో మరొక సమావేశం నిర్వహించి జిల్లాలో పండించిన పొగాకును పూర్తిగా, మంచి ధరలతో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని జేసీ తెలియజేశారుసమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఏడి మార్కెటింగ్ నారాయణమూర్తి, సహాయ వ్యవసాయ సంచాలకులు సాలు రెడ్డి, కర్నూలు డివిజన్ మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు .

# ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి సహకరించండి..

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్**

**ఢిల్లీలో కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

**ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబంధించి కీలక అంశాలపై చర్చించిన మంత్రి టి.జి భరత్**



ఢిల్లీ/కర్నూలు(విజయ సారథి):ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి అగ్రగామి గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను స్థాపించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి పూర్తిగా సహకరించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను.. మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. టమోటా పంటను అధికంగా పండిస్తున్న రాయలసీమ జిల్లాల్లో ఆపరేషన్ గ్రీన్స్ పథకం కింద మొదటి విడత రెండవ విడత మొత్తనీ రూ. 9.76 కోట్లు విడుదల చేయాలని మంత్రి టి.జి భరత్ కోరారు. ఆరు నెలల్లోపు మొత్తం ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేయడానికి మిగిలిన గ్రాంట్ మొత్తం రూ. 34.17 కోట్లు విడుదల చేయాలని వినతిపత్రం ద్వారా కోరారు. రాయలసీమ జిల్లాల్లో రైతులు టమోటా పంటను అత్యధికంగా సాగు చేస్తారని కేంద్ర మంత్రికి వివరించారు. టమోటా ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్స్ ఏర్పాటుచేయడం ద్వారా పంట కోత తర్వాత నష్టం జరగకుండా చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలోని దక్షిణ ప్రాంతానికి ఈ కేంద్రాలు ఎంతో ముఖ్యమైనవని చెప్పారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందన్నారు.ఇక రాష్ట్రంలోని అన్ని జిల్లాలను అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో 175 పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి టి.జి భరత్.. కేంద్ర మంత్రికి వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను అభివృద్ధి చేయడం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పీఎంకేఎస్‌వై స్కీమ్స్ కింద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టాలనుకునే వారు ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా నేరుగా అప్లై చేసుకునేలా ఏపీకి వెసులుబాటు కల్పించాలని మంత్రి టి.జి భరత్ కోరారు. ఇప్పుడున్న ప్రక్రియ పెట్టుబడుల ప్రతిపాదనలను సకాలంలో సమర్పించడానికి ఒక అడ్డంకిగా ఉందన్నారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి ఎంతో దోహదపడే ఈ అంశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ సందర్భంగా తిరుపతి ఐఐటీలో ప్రధాన మంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం కింద రూ. 2.67 కోట్ల గ్రాంట్‌తో స్థాపించిన ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి రావాలని కేంద్ర మంత్రిని ఆహ్వానించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబందించిన అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు.

# ఉగ్రదాడిపై "మానవత" ఆగ్రహం

**పర్యాటకుల మృతికి ఘన నివాళి**

**మతోన్మాద పాక్ ముష్కరులు మూల్యం చెల్లించక తప్పదు**

తిరుపతి(విజయ సారథి):కాశ్మీర్ లోని పహల్గాంలో మతోన్మాద పాక్ ఉగ్రవాదులు పర్యాటకులపై విచక్షణారహితంగా దాడి చేసి కాల్చి చంపిన పాక్ ముష్కరులు మూల్యం చెల్లించక తప్పదని తిరుపతి మానవత శాఖ తీవ్రంగా హెచ్చరించి, ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివారం ఉదయం తిరుపతిలోని రుద్రరాజు సంపూర్ణమ్మ గార్డెన్స్ లో జరిగిన సమావేశంలో మానవతా సభ్యులు ముష్కరుల దాడిలో మృతి చెందిన హిందూ బంధువులకు మౌనం పాటించి, ఘన నివాళి అర్పించారు. కాశ్మీర్ ఘటనను మతోన్మాద దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. ఓంకారంతో పుష్పాంజలి ఘటించి భారత్ మాతాకీ జై, వందేమాతరం, జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. పాక్ ఉగ్రవాద ముష్కరులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హిందూ దేశంలో పాక ఉగ్రవాదులను ఏరి పారేయాలి అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భగవంతుని ప్రార్థించారు. అనంతరం మానవతా నెలవారి సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణ పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మానవతా సెంట్రల్ కమిటీ డైరెక్టర్ ఎన్వి కృష్ణారెడ్డి, చైర్మన్ భార్గవ, కో చైర్మన్ రాళ్లపల్లి మాధవ నాయుడు, అధ్యక్షులు ఎన్వి రమణ, కార్యదర్శి సుకుమార్ రాజు, కోశాధికారి భాస్కర్ రెడ్డి, కమిటీ సభ్యులు వేణుగోపాల్, పద్మనాభం, భాగ్యలక్ష్మి, చంద్రశేఖర్ రెడ్డి, సిరిగిరి శంకర్ రాజు, గురు ప్రసాద్, రిటైర్డ్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, సాయి కృష్ణమరాజు, సుందర కుమార్ రాజు, కోనేటి రవి రాజు,బాలాజీ నాయుడు, మాధవ రాజు, నరసింహులు, మార్కండేయ రెడ్డి, రామస్వామి, సాయి రెడ్డి, నిరంజన్ నాయుడు, లోక్ సింగ్, షణ్ముగం, రమణయ్య, సుధాకర్ బాబు, నీరజ,భార్గవి, నవీన్, ప్రవీణ్, లోకేష్, సుధాకర్ అధిక సంఖ్యలో మానవతామూర్తులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లాలో ఘోరరోడ్డు ప్రమాదం

**ఘటనా స్థలంలో ఐదుగురు దుర్మరణం**

తిరుపతి,ఏప్రిల్28 ఆంధ్రప్రదేశ్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. తిరుపతిలో జిల్లాలో జరిగిన ఈ ప్రమాదంలో అక్కడిక్కడే ఐదుగురు మృతిచెందారు.. ఈ ఘటనలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి.. పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిపై పాకాల మండలం తోటపల్లి దగ్గర ఘోరు ప్రమాదం చోటు చేసుకుంది.. కం-టైనర్ వాహనం కిందకు దూసుకెళ్లింది కారు.. ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.. ప్రమాదంలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా.. వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, 9 ఏళ్ల బాలుడు ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు.. అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించారు.. ప్రమాదానికి గురైన వాహనం.. తమిళనాడు రిజిస్ట్రేషన్ నంబర్ కలిగి ఉండడంతో.. మృతులు కూడా ఆ రాష్ట్రానికి చెందినవారిగానే అనుమానిస్తున్నారు..

# కూటమి ఖాతాలో తుని మున్సిపాలిటీ

**చైర్‌పర్సన్‌గా నార్ల భువన సుందరి ఎన్నిక**

కాకినాడ,ఏప్రిల్28 ఆంధప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత.. రాష్ట్రంలోని పెద్దదైన గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మొదలు..పలు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు.. కూటమి ఖాతాలో పడిపోతున్నాయి..

# దేవస్థానం భద్రతా సిబ్బందికి శిక్షణా కార్యక్రమం



శ్రీశైలంవిజయ సారథి):దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బందికి సోమవారం నుంచి మూడు రోజులపాటు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. చంద్రవతికల్యాణమండపంలో ఈ శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి.ఆలయ భద్రతా విధుల పట్ల సిబ్బందికి మరింత అవగాహన కలిగించేందుకు జిల్లా పోలీస్ శాఖ వారిని శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయవలసినదిగా దేవస్థానం కోరడం జరిగింది.తదనుగుణంగా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా మరియు ఆత్మకూరు డీఎస్పీ శ్రీ ఆర్.రామాంజీనాయక్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖవారు ఈ శిక్షణా కార్యక్రమంలో సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నారు.స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ జి. ప్రసాదరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీ మంజునాథ్ తదితర పోలీస్ సిబ్బంది ఈ శిక్షణా కార్యక్రమములో భద్రతా చర్యలకు సంబంధించిన అంశాలను సిబ్బందికి తెలియచెబుతున్నారు.ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీశైలక్షేత్రాన్ని ప్రతీరోజు వేలాదిసంఖ్యలో భక్తులు దర్శించడం జరుగుతోందన్నారు. అందుకే క్షేత్ర భద్రత అనేది ఎంతో ప్రాముఖ్యత గల అంశామన్నారు. ఈ కారణంగా భద్రతా సిబ్బంది విధినిర్వహణ భగవంతుని సేవగా భావించాలన్నారు. విధినిర్వహణ సమయంలో పూర్తి అప్రమత్తతో ఉండాలన్నారు. భద్రతా సిబ్బంది తమ విధినిర్వహణకు మానవత్వాన్ని కూడా జోడించాలన్నారు. అప్పుడే క్షేత్రాన్ని సందర్శించే భక్తులు సంతృప్తికరమైన సేవలు పొందగలరన్నారు.ముఖ్యంగా క్షేత్రాన్ని సందర్శించే ప్రతి భక్తుడిని అతిథిగా భావించాలన్నారు. సిబ్బంది వారికి నిర్దేశించిన ప్రదేశాలలో విధులు నిర్వహిస్తున్నప్పుడు భక్తులతో పూర్తి మర్యాదగా మెలగాలన్నారు. ముఖ్యంగా విధులలో ఉన్న భద్రతా సిబ్బంది భక్తులు అడిగే సాధారణ సమాచారాన్ని కూడా అందించాలన్నారు.అదేవిధంగా భద్రతా చర్యలతో పాటు క్షేత్ర పవిత్రతను కాపాడే భద్రత కూడా భద్రతా సిబ్బందిపై ఉంటుందన్నారు.టోల్ గేట్ వద్ద తనిఖీలు నిర్వహించేటప్పుడు ఎంతో పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలన్నారు.అదేవిధంగా ఆలయంలో దర్శన క్యూలైన్ల నిర్వహణ, రద్దీక్రమబద్ధీకరణ, వాహన రాకపోకల క్రమబద్ధీకరణ, వాహన పార్కింగ్ ప్రదేశాలు మొదలైనచోట్ల అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు.ఉత్సవాల సమయంలో ఉండే భక్తులరద్దీని అనుసరించి భద్రతా సిబ్బంది మరింత జాగ్రత్తతో విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు.గ్రామోత్సవం, ప్రభోత్సవం, రథోత్సవాల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రణాళికబద్ధంగా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. ఆయా ఉత్సవాలలో భక్తులు వీక్షించేవిధంగా తగు ముందస్తు ఏర్పాట్లు ఉండాలన్నారు.అనంతరం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు మాట్లాడుతూ దేవదాయ ధర్మదాయచట్టాన్ని అమలు చేసే విషయానికి సంబంధించిన పలు అంశాలను వివరించారు.భద్రతా సిబ్బంది అందరూ కూడా క్రమశిక్షణతో మెలుగుతూ విధినిర్వహణపట్ల భక్తిశ్రద్ధలు కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా ఎవరికి వారు స్వీయనియంత్రణ కలిగివుండాలన్నారు.భద్రతా విధులు నిర్వహించే సిబ్బంది ఎప్పటికప్పుడు సంయమనం పాటించాలని, ఎప్పుడు కూడా ఆవేశానికి లోనుకాకుండా ఉండాలని సూచించారు. దేహదారుఢ్యాన్ని కలిగివుండేందుకుగాను భద్రతా సిబ్బంది తగు వ్యాయామాన్ని కూడా చేయడం ఎంతో అవసరమన్నారు.కాగా దేవస్థాన భద్రతా సిబ్బందికి బృందాల వారీగా ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.ఈ కార్యక్రమములో పర్యవేక్షకులు కె. అయ్యన్న తదితర సిబ్బంది పాల్గొన్నారు

# ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్

**ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ,ఫిర్యాదుదారుడు ,ఫిర్యాదుల పరిష్కారం కొరకు మొదటగా సంబంధిత శాఖను బ్యాంకును సంప్రదించాలి**

**ఫిర్యాదును, సంబంధిత శాఖ 30 రోజుల వ్యవధిలోగా పరిష్కరించని పక్షములో బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్ సంప్రదించవచ్చు**

**భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**




పాణ్యం(విజయ సారథి):కమ్యూనిటీ మేనేజ్డ్ ట్రైనింగ్ సెంటర్ నందు ,28 ఏప్రిల్ న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో, సొసైటీ ఫర్ రూరల్ ఎకో డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో, డి ఈ ఏ ఫండ్ స్కీమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఏ ఎల్ ప్రసాద్ ఏ.పి.ఎం. పాణ్యం ఏపీజీబీ ఆఫీస్ నాగరాజ్ రిసోర్స్ పర్సన్ కొమ్ముపాలెం శ్రీనివాస్ ,ఏపీజీబీ రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ కే. ఆర్. లక్ష్మన్న, పాల్గొన్నారు. అధ్యక్షులు మాట్లాడుతూ, పొదుపు ప్రాముఖ్యత ,జీవిత అవసరాలైన ఆహారం ,దుస్తులు, మందులు కోసం, వృత్తిపరమైన ట్రాక్టర్, వ్యవసాయ పనిముట్లు, వ్యాపారం కోసం, ముందుగా ఊహించిన పిల్లల చదువు, గృహ నిర్మాణం కోసం ,భవిష్యత్ అవసరాలైన పొదుపు చేసుకోవాలని ,ఖాతాదారులకు తెలియజేశారు .రిసోర్స్ పర్సన్ కొమ్ము పాలెం శ్రీనివాస్, కె.ఆర్. లక్ష్మణ్, మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ,ప్రభుత్వాలు మహిళా, సాధికారత కోసం అనేక స్కీములు, ఇన్సూరెన్స్ పాలసీలను, ప్రవేశపెట్టాయని, రెండు మూడు ఖాతాలు పెట్టుకొని నష్టపోకుండా, ఒకే ఖాతాను ఉండేలాగా చూసుకోవాలి, బ్యాంకుల ద్వారా ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే, బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్ దృష్టికి తీసుకెళ్లాలని ,ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు ఉందని గుర్తు చేశారు. బ్యాంకులు ఖాతాదారుల సమస్యలను ఫిర్యాదులను సక్రమంగా సత్వరంగా పరిష్కరించడానికి నిర్దిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలి. అన్ని బ్యాంకు శాఖలందు కంప్లైంట్ రిజిస్టర్ అందుబాటులో ఉంచాలి. ఫిర్యాదుదారునికి తగిన రసీదు ఇవ్వాలి ,సమస్య పరిష్కారానికి గరిష్ట గడువును నిర్ణయించుకోవాలి, ఫిర్యాదు స్వీకరించి పరిష్కరించే అధికారి పేరు, అడ్రస్సు, ఫోన్ నెంబర్, ఈమెయిల్ మొదలగు వివరాలను బ్యాంకు శాఖలో ప్రదర్శించాలి బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్ స్కీం 2006 ప్రకారం నియమించిన నోడల్ అధికారి వివరాలను మరి బ్యాంకు ప్రధాన కార్యాలయం ప్రాంతీయ కార్యాలయంలో సంప్రదించవలసిన అధికారుల వివరాలను సైతం, బ్యాంకు శాఖ దగ్గర మరియు వెబ్ సైట్ యందు ప్రదర్శించారు. ఖాతాదారులు తమ సమస్యల పరిష్కారం కోసం బ్యాంకు అధికారులకు. ఫిర్యాదు చేసే హక్కును కలిగి ఉంటారు. ఇక్కడ సమస్య పరిష్కారం కానిచో బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్ దృష్టికి తీసుకొని వెళ్లి హక్కును కలిగి ఉంటారు. బ్యాంకు సేవలోపాలను వినియోగదారుల ,కోర్టులోను ,జిల్లా ఫోరం ,స్టేట్ కమిషన్,ఆర్థిక నేషనల్ కమిషన్ల ద్వారా కూడా పరిష్కరించుకోవచ్చు, రాష్ట్ర డిపాజిటర్ల ప్రయోజన పరిరక్షణ చట్టం .ద్వారా కూడా పరిష్కారాలు పొందవచ్చు కస్టమర్ ఫిర్యాదులు ఆర్బిఐ కి వ్యతిరేకంగా రిజర్వ్ బ్యాంక్ యొక్క ఏ విభాగంపై అయినా, సి.ఈ.పి. సెల్లుకు ఫిర్యాదు చేయవచ్చు, ఫిర్యాదుదారులు ,మీ పేరు, చిరునామా, ఫిర్యాదు ఎవరిమీద, ఎందుకు ?వంటి పూర్తి సమాచారం పత్ర మధ్యతో సమర్పించవచ్చు. పరిష్కారం కొరకు బ్యాంకు వ్యవహారాల సంబంధించిన ఫిర్యాదుల లేదా మోసాలు మీ బ్యాంక్ ను సంప్రదించండి .బ్రాంచ్ మేనేజర్ ని కలవండి. బ్యాంకు నుంచి నెలలోపు సమాధానం రాకపోతే, ఫిర్యాదు బాక్సులు తిరస్కరిస్తే, ఫిర్యాదుదారునికి సమాధానం సంతృప్తిగా అనిపించకపోతే, బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్ సంప్రదించాలి .ఆన్లైన్లో దరఖాస్తు చేయండి .రాతపూర్వకంగా దరఖాస్తు చేయండి. వాణిజ్య బ్యాంకులు ప్రాంతీయ బ్యాంకులు సహకార బ్యాంకులో ప్రైవేటు బ్యాంకులతో సహా అన్ని బ్యాంకులు లోని బ్యాంకింగ్ సేవ లోపాలపై బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్ కు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదుదారుడు, ఫిర్యాదుల పరిష్కారం కొరకు, మొదటగా సంబంధిత శాఖను, బ్యాంకులు సంప్రదించాలి , సదరి ఫిర్యాదును సంబంధిత శాఖ 30 రోజుల వ్యవధిలోగా, పరిష్కరించని పక్షంలో, లేదా పరిష్కారం సంతృప్తికరంగా లేకపోయినా ఫిర్యాదుదారుడు పూర్తి వివరాలతో మద్దతు పత్రాలతో దిగువ తెలిపిన చిరునామా వద్ద గల సంబంధిత బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్ సంప్రదించవచ్చు,. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ కొరకు బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్ కార్యాలయం భారతీయ రిజర్వ్ బ్యాంక్ సైఫాబాద్, హైదరాబాద్, ఫిర్యాదుని పంపవచ్చు, రిజర్వ్ బ్యాంక్ కస్టమర్ ఫిర్యాదుల ప్రక్రియను సులభతరం చేయడానికి ఫిర్యాదుల నిర్వహణ వ్యవస్థ అనే ఆన్లైన్ పోర్టర్ను ప్రారంభించింది. ఫిర్యాదుల నిర్వహణ వ్యవస్థ లో ఫిర్యాదులు చేయడానికి ,ట్రాక్ చేయడానికి, ఆపిల్ చేయడానికి అవకాశం ఉంటుంది.

# టిడిపి ఖాతాలో పడ్డ గుంటూరు మేయర్

**మేయర్‌గా కోవెలమూడి రవీంద్ర ప్రమాణం**

గుంటూరు,ఏప్రిల్28: గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా కోవెలమూడి రవీంద్ర విజయం సాధించారు.. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థిగా మేయర్ ఎన్నికల బరిలోకి దిగిన కోవెలమూడి రవీంద్ర.. 34 ఓట్లతో గెలుపొందరు.. కోవెలమూడి రవీంద్రకు అనుకూలంగా 34 ఓట్లు- రాగా.. వైసీపీ తరపున పోటీకి దిగిన అచ్చాల వెంకట రెడ్డికి 27 ఓట్లు మాత్రమే వచ్చాయి.. దీంతో.. గుంటూరు మేయర్ ఎన్నిక కోసం నిర్వహించిన ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో.. మేయర్ గా కూటమి అభ్యర్థి కోవెలమూడి రవీంద్ర ఎన్నికయ్యారు.. మేయర్ ఎన్నిక సందర్భంగా కార్పొరేషన్ వద్ద భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌన్సిల్ లో మొత్తం 63 మందిలో 32 ఓట్లు సాధిస్తే మేయర్ పీఠం దక్కించుకోవచ్చు. కానీ, కూటమి అభ్యర్థిగా 34 ఓట్లు- వచ్చాయి.. దీంతో టీ-డీపీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది.. ఆ తర్వాత కోవెలమూడి రవీంద్రతో మేయర్‌గా ప్రమాణస్వీకారం చేయించారు..గుంటూరు మేయర్ ఎన్నికపై కృష్ణా- గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ప్రత్యేక సమావేశం ద్వారా జీఎంసీ కొత్త మేయర్ గా టీ-డీపీకి చెందిన కోవెలమూడి రవీంద్ర ఎన్నికవడం సంతోషంగా ఉంది అన్నారు.. టీ-డీపీలో మొదటినుంచి కష్టపడిన వ్యక్తి కోవెలమూడి.. అలాంటి వ్యక్తి మేయర్ అవకాశం పార్టీ ఇవ్వడం అందరికీ ఆనందంగా ఉందన్నారు.. టీ-డీపీ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు అందరూ కలిసికట్టు-గా పనిచేశారని అభినందించారు ఆలపాటి రాజేంద్రప్రసాద్.. మరోవైపు.. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మేయర్ గా కోవెలమూడి రవీంద్ర గెలవడం ఆనందంగా ఉందన్నారు.. గత ఇరవై ఏళ్లుగా కోవెలమూడి పార్టీకోసం కష్టపడ్డారు. నిజమైన కార్యకర్తకు పదవి లభించింది.

## నేటి నుండి కిర్లంపూడి శాఖ గ్రంథాలయంలో ప్రారంభమైన వేసవిశిక్షణా తరగతులు



కిర్లంపూడి(విజయ సారథి): కాకినాడ జిల్లా కిర్లంపూడి శాఖ గ్రంథాలయంలో రాష్ట్ర పౌర గ్రంధాలయ శాఖ సంచాలకుల ఆదేశాలుమేరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఉత్తర్వులు మేరకుఏప్రిల్ 28 నుండి జూన్ నెల 6 వ తేదీ వరకు అన్ని గ్రంధాలయాల్లో వేసవి సెలవులను పురస్కరించుకొని విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారని కిర్లంపూడి శాఖ గ్రంథాల అధికారి దంటమరిడి బాబు మీడియాకు తెలిపారు. సోమవారం నుండి కిర్లంపూడి శాఖా గ్రంధాలయాలు ముందుగా విద్యార్థులచే సరస్వతి పూజ నిర్వహించిన అనంతరం విద్యార్థిని విద్యార్థులకు కథలు, కథనాలు, డ్రాయింగ్, పలు సృజనాత్మక కృత్యాలు, గ్రామరు దీంతోపాటు ఇంగ్లీషు, మ్యాథమెటిక్స్ ఇంకా విద్యార్థులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని అలాగే ఈ వేసవి శిక్షణశిబిరాలను విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రంధాల అధికారి మరిడి బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం కాత్రికిలో నిన్న పిడుగుపాటుతో మృతి చెందిన తలారి బాలయ్య, తెలుగు అశోక్ కుటుంబ సభ్యులకు మంత్రాలయం టీడీపీ ఇన్‌ఛార్జ్ పరామర్శించారు. అనంతరం రాఘవేంద్రారెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేశారు. మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూటమి ప్రభుత్వం మృతుల కుటుంబాలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## బసవేశ్వర జయంతి ఊరేగింపు అనుమతి కోసం వినతి




మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం పట్టణ కేంద్రంలో ఈనెల 30న నిర్వహించే బసవేశ్వర జయంతి ఊరేగింపు అనుమతి కోసం, మంత్రాలయం వీరశైవ సంఘం, జంగమహేశ్వర సంగం నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణకి వినతి పత్రం సమర్పించారు. పాత ఊరిలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం నుంచి రాఘవేంద్ర కూడలి వరకు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నారని, ఈ ఊరేగింపు కార్యక్రమానికి పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం ట్రస్ట్ బోర్డు నెంబర్ సుజాత శంకర్, ఎల్లా లింగయ్య మహాబలేశ్వరప్ప, బండి మల్లికార్జున, మూలింటి చంద్రశేఖర్ గౌడ్, నగరూరు మల్లికార్జున, ఓం నమశ్శివాయ, తదితరులు పాల్గొన్నారు

## సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలం(విజయ సారథి):దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రీ భవాని క్లాసికల్ డాన్సు అకాడమీ, సిద్ధిపేట వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో వినాయక కౌత్వం, గంగాధర, శివోహం,



లింగాష్టకం, శివ శివ శంకరా, నమ:శివాయతే తదితర గీతాలకు, అష్టకాలకు భవానీ విజయ్, సుష్మ, అపర్ణ, లక్ష్మీ తనయ్ఁ, ధృతి, మనుశ్రీ, శ్వేత, భవానీ, ఆదిత్య, అభీష్ట, లక్ష్మీప్రసన్న, నిత్యశ్రీ, నందిత, సిరి, వేదశ్రీ, సింధూర తదితరులు నృత్యప్ర దర్శన చేయనున్నారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

## అర్జీల పట్ల అధికారులు సత్వరమే స్పందించాలి

### డిఆర్వో విశ్వేశ్వర నాయుడు

కడప(విజయ సారథి):ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన స్పందించి.. నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా రెవెన్యూ విశ్వేశ్వర నాయుడు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభాభవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు డిప్యూటీ కలెక్టర్ల లతో కలిసి.. ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను నాణ్యతతో పరిష్కార నివేదికలు పంపాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు.క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని....ఒంటిమిట్ట మండలం నరవకాటిపల్లె గ్రామం నుండి షేక్ గఫార్ రహిమాన్... ఇంటి స్థలానికి ప్రాసెసింగ్ సర్టిఫికెట్ కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారికి అభ్యర్తించారు. కమలాపురం మండలం అప్పాయపల్లె



నుండి ఎం. మునీర్ అహ్మద్.. సర్వే నెం. 847/ఏ లోని 4.79 ఎకరాల భూమి... రెవెన్యూ ఆన్ లైన్ రికార్డుల్లో. ఇండోమెంట్ భూమిగా చూపిస్తోందని, రికార్డులను సవరించి న్యాయం చేయాలని డిఆర్వోకు నిన్నవించారు. కడప నగరం ప్రకాష్ నగర్ కు చెందిన టి. నారాయణ రెడ్డి తనకు చెందిన ఇంటి స్థలాన్ని ఇతరులు ఆక్రమించి, అక్రమంగా గేటును కూడా ఏర్పాటు చేశారని అధికారులు కల్పించుకుని న్యాయం చేయాలని.. డిఆర్వోకు అభ్యర్తించారు.సికే దిన్నె మండలం మామిళ్లపల్లెకు చెందిన కృష్ణా రెడ్డి తనకు ఎలాంటి భూమి సంబందిత ఆస్తులు లేవని, కానీ ఆన్లైన్.లొంతనపెరు మిద భూమి ఉన్నట్లు చూపుతోందని, తద్వారా తన కిమారుడికి ప్రభుత్వ ఉ పకార వేతనం.అందకుండా పోయిందని.. ఆన్ లైన్ లో తనపేరుతో ఉన్న రికార్డు వివరాలను తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు శ్రీనివాసులు, వెంకటపతి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, మెప్మా పీడి కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ కు రెండు ఏసీలు, 5 వాటర్ డిస్పెన్సర్లు

### జిల్లా కలెక్టర్ కు అందజేసిన కెనరా బ్యాంక్ అధికారులు

నంద్యాల(విజయ సారథి):కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద కెనరా బ్యాంక్ అధికారుల బృందం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారికి ప్రజల సౌకర్యార్థం రెండు ఏసీలు, 5 వాటర్ డిస్పెన్సర్లు అందజేశారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ లకు ప్రజల సౌకర్యార్థం రెండు ఏసీలు, 5 వాటర్ డిస్పెన్సర్లను కర్నూలు లీడ్ డిస్టిక్ మేనేజర్ రామచంద్ర, నంద్యాల కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ లు సుబోధ్, టి. అనంత్, రాకేష్ రంజన్, కర్నూల్ బ్రాంచ్ డివిజనల్ మేనేజర్ సురేష్ కుమార్, నంద్యాల మెయిన్ బ్రాంచ్ ఆఫీసర్ శివశంకర్ తదితరులు పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.




రాజకుమారి మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద కెనరా బ్యాంక్ అధికారుల బృందం జిల్లా కేంద్రానికి పరికరాలు అందజేయడం సంతోషదాయకమని కోరుకుంటూ కెనరా బ్యాంక్ అధికారులకు అభినందనలు తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా కలెక్టరేట్ లోని విజిటర్స్ లాబిన్ లో ప్రజలకు వేసవి తాపాన్ని తగ్గించేందుకు ఒక టవర్ ఏసితో సాధారణ ఎసినీ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే పిజిఆర్ఎస్ హాలులో 5 వాటర్ డిస్పెన్సర్లను అర్జీదారుల దాహార్తిని తీర్చేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, సెక్షన్ సూపర్డెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి వేతన దారులకు ప్రతి రోజు లక్ష పనిదినాలు కల్పించండి

### .కేటాయించిన లక్ష్యాలపై ప్రత్యేక దృష్టి సారించండి:

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

నంద్యాల(విజయ సారథి):గ్రామిణ ఉపాధి హామీ పథకం కింద వేతన దారులకు ప్రతి రోజు లక్ష పనిదినాలు తప్పనిసరిగా కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఎపిడిలను ఆదేశించారు. సోమవారం కమాండ్ కంట్రోల్ రూమ్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ఉపాధి హామీ లక్ష్యాపై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద వేతన దారులకు ప్రతి రోజు లక్ష పనిదినాలు కల్పించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత క్షేత్ర స్థాయి అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు, నందికొట్కూరు, వెలుగోడు, పగిడ్యాల మండలాల్లో తక్కువ వేజ్ రేటు రావడం జరిగిందన్నారు. అదే విధంగా బనగానపల్లె, బేతంచెర్ల మండలాల్లో ఉపాధి లక్ష్యాల సాధనలో తక్కువ పురోగతి ఉందన్నారు. ఔకు, నందికొట్కూరు మండలాల్లో ఉపాధి వేతన దారుని సగటు కూలి అధిక శాతం సాధిస్తుంటే... కొత్తపల్లి, వెలుగోడు, పాములపాడు మండలాలు తక్కువ రేటు రావడానికి గల కారణాలు ఏంటి అని కలెక్టర్ ప్రశ్నించారు. పనులు హాజరైన ఉపాధి హామీ వేతనదారులకు నమోదు చర్యలు చేపట్టి చెల్లింపు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కేటాయించిన లక్ష్యాలపై మూడు నెలలు కష్టపడి చేస్తే మంచి పురోగతి సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు.ఫామ్ ఫాండ్స్ కు సంబంధించి 2500 మంజూరు




కాగా 2008 గ్రౌండింగ్ చేయడం జరిగిందన్నారు. సంజామల, కొత్తపల్లి మండలాల్లో తక్కువ పురోగతి సాధించారని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదే విధంగా అన్ని ఫార్మ్ పాండ్స్ ను గురువారం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశువుల నీటి తొట్లకు సంబంధించి 637 మంజూరు కాగా అందులో 227 మాత్రమే పూర్తి అయ్యాయని కొత్తపల్లి, ఉయ్యాలవాడ, పాములపాడు, దొర్నిపాడు మండలాల్లో తక్కువ పురోగతి సాధించారని ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశువుల షేడ్స్ సంబంధించి దొర్నిపాడు, సిరివెళ్ల మండలాల్లో కూడా పురోగతి శాతం తక్కువగా ఉందని వాటిలో పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నీటి తొట్లు, పశువుల నీటి తొట్లు, పశువుల షేడ్స్ పై దృష్టి సారిస్తుందని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

## వివిధ ప్రాజెక్టులకు భూబదలాయింపు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.



అనంతపురం(విజయ సారథి):జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు భూబదలాయింపు త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో విండ్ పవర్ ప్రాజెక్టులు, ఏపీ జెన్కో, రిలయన్స్ బయోగ్యాస్, ఎంఎస్ఎంఈ పార్కులు, డంపింగ్ యార్డ్, తదితర ప్రాజెక్టులకు సంబంధించి సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విండ్ పవర్ ప్రాజెక్టు, ఏపీ జెన్కో, రిలయన్స్ బయోగ్యాస్, ఎంఎస్ఎంఈ పార్కులు, డంపింగ్ యార్డ్, కమ్యూనిటీ భవనాలు, 4జి మొబైల్, డిఎల్డిఓ కార్యాలయం, తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూబదలాయింపు మరియు భూమి అప్పగింతకు సంబంధించిన పెండింగ్ ప్రతిపాదనలను వెంటనే పంపాలని ఆదేశించారు. విండ్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి కళ్యాణదుర్గం, శెట్టూరు, కంబదూరు తహసిల్దార్లు జాయింట్ తనిఖీ చేసి ల్యాండ్ ఫిజిబులిటీ రిపోర్ట్ వెంటనే అందజేయాలన్నారు. ఆయా ప్రాజెక్టులకు ప్రాధాన్యతగా భూపదలాయింపు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో ఎన్.హెచ్-544డి, 150ఏ, 426, తదితర రహదారులకు సంబంధించి జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా రహదాలకు సంబంధించి భూసేకరణ పెండింగ్ లేకుండా వేగంగా చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఎన్.హెచ్ పిడి తరుణ్ కుమార్, టెక్నికల్ మేనేజర్ మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై ఎలుకల దాడి మీద చర్యలు తప్పవు

### ఎమ్మెల్యే దగ్గుపాటి: కేఎస్ఎన్ కళాశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే:

### మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కారిస్తామని హామీ



అనంతపురం(విజయ సారథి):అనంతపురం నగరంలోని కేఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులపై ఎలుకలు దాడి చేసిన సంఘటన మీద విచారణ జరుగుతోందని, ఇందులో బాధ్యులపై ఖచ్చితంగా చర్యలు ఉంటాయని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం కళాశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొత్తం కళాశాల ఆవరణం, వసతి గృహం చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులనడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఒకే రూమ్ లో 20 మంది వరకు విద్యార్థులు ఉన్నామని తెలిపారు. అలాగే తాగునీటి పైప్ లైన్ సమస్య ఉందని కూడా చెప్పారు. వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో తాగునీటి పైప్ లైన్ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆ తర్వాత కుకింగ్ రూమ్ లో అపరిశుభ్ర వాతావరణం ఉండటంపై ఆయన అక్కడ సిబ్బందిని మందలించారు. ఇలాంటి పరిస్థితి ఉంటే విద్యార్థులు అనారోగ్యానికి గురికారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుంచి ప్రతి నెల సడన్ విజిట్స్ ఉంటాయని, ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ కళాశాలతో పాటు వసతి గృహంలో అన్నీ పరిశీలించామని, 2014 నుంచి 19 మధ్య కాలంలో జరిగిన నిర్మాణాలే ఇక్కడ కనిపిస్తున్నాయన్నారు. చాలా చోట్ల అసంపూర్తిగా నిర్మాణాలు ఉన్నాయని, గత ఐదేళ్లలో చిన్న అభివృద్ధి కూడా ఇక్కడ జరగలేదని ఆయన అన్నారు. కాంపౌండ్ వాల్ సమస్య కూడా తన దృష్టికి వచ్చిందన్నారు. వీటన్నింటిని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. విద్యాలయాల్లో చిన్న సమస్య ఉన్నా మంత్రి నారా లోకేష్ స్పందిస్తున్నారని ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ విద్యాలయాలను మారుస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, డిగ్రీ కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అదృష్టం బజారు వస్తువు కాదు!

తిరుమల,ఏప్రిల్28: ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి వెళ్ళాలి. ముందుకు పయనించాలి. అభ్యుదయం వైపు సాగిపోవాలి. ప్రగతిశీలమైన ఆలోచనలు చేయాలి. ధీర చిత్తులై విజయపథాన పురోగమించాలి' అని అధర్వవేదం మనకు దిశానిర్దేశర చేస్తోంది. దిగులుపడుతూ కూర్చుంటే లాభంలేదు. ఎవరిని వారు నిందించుకుని ఉపయోగం లేదు. అదృష్ట భాగ్యమనేది విపణిలో లభించే వస్తువు కాదు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com